## విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే **చట్టం మీ చుట్టం** దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక

సంపుటి : 14 • సంచిక : 123 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi ఆదివారం 17 మే 2026 • పేజీలు : 8 • వెల 2/-


## విదేశీ పర్యటనలపై పన్ను అంటూ కథనాలు

### ఓ టీవీ ఛానల్ కథనంపై మోడీ స్పందన

### అలాంటిదేమీ లేదంటూ ఎక్స్‌లో పోస్ట్

న్యూఢిల్లీ,మే16 : విదేశీ పర్యటనలపై కూడా కేంద్ర ప్రభుత్వం పన్ను లేదా సర్‌చార్జ్ విధించేందుకు యోచిస్తోందంటూ వచ్చిన వార్తలపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆ కథనంలో నిజమనేదే లేదని తేల్చి చెప్పారు. పశ్చిమాసియా ఘర్షణలతో ముడిచమురు ధరలు పెరగడం, రూపాయి మారకం విలువ అంతకంతకూ పతనం అవుతున్న నేపథ్యంలో ఆర్థిక రంగంపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రభుత్వం విదేశీ పర్యటనలపై తాత్కాలికంగా పన్ను విధించేందుకు యోచిస్తోందని సీఎన్‌బీసీఒక కథనాన్ని ప్రసారం చేసింది. ఈ కథనంపై ప్రధాని ఘాటుగా స్పందించారు. 'ఇది పూర్తిగా అసత్యం. ఈ కథనంలో

మిగతా 2వ పేజీలో..

## తైవాన్‌పై మాట మార్చిన ట్రంప్

### చైనా పర్యటన తరవాత వైఖరిలో మార్పు



**వాషింగ్టన్,మే16 (చట్టం) న్యూస్ ::** తైవాన్ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది తమకు కష్టమైన సమస్యేనని వెల్లడించారు. భౌగోళికంగా ఆ ప్రాంతం తమకు చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. తైవాన్ అంశం క్లిష్టమైన సమస్యే. ఈ ద్వీపం.. చైనాకు కేవలం 95 కిలోమీటర్ల దూరంలో ఉండగా, అమెరికాకు మాత్రం 15 వేల కి.మీ.కు పైగా దూరంలో ఉంది. సుదూర ప్రాంతం

మిగతా 2వ పేజీలో..

## పేదరికం లేని సమాజామే లక్ష్యం

- స్వచ్ఛత మన జీవితోల భాగం కావాలి
- ఎక్కువమంది పిల్లలే మనకు సంపద
- స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు




**శ్రీకాకుళం,మే16 (చట్టం) న్యూస్ ::** పేదరికం లేని సమాజం చూడాలనేదే తన కోరిక అని సీఎం చంద్రబాబు అన్నారు. సమాజం మారితే స్వచ్ఛాంధ్ర సాకారమవుతుందని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలసరి ఆదాయం పెంచాలనేది తన ప్రధాన లక్ష్యమన్నారు. సంపద సృష్టించి పేదవాళ్లకు పంచాలి. ఆర్థిక అసమానతలు తగ్గించాలి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చిందంటే అది అధికారుల వల్లే వస్తుంది. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రతో స్వచ్ఛత వైపు అడుగులు వేస్తున్నాం. స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. అదే మనకు

మిగతా 2వ పేజీలో..

## ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు



- ప్రజలు ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి
- స్వాచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం,మే16 (చట్టం) న్యూస్ ::** ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శనివారం మచిలీపట్నం రైతు బజార్ ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో నిర్వహించాలన్నారు. గ్రామ వార్డు, సచివాలయాల వారీగా ప్రతినెల మూడో శనివారం ఈ కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్

మిగతా 2వ పేజీలో..

## పెట్రో ధరల పెంపు..ప్రజల నెత్తిన పిడుగు

- ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం
- ధరల పెంపు దారుణం అంటూ ఎక్స్‌లో సిఎం రేవంత్ పోస్ట్



**హైదరాబాద్,మే16 (చట్టం) న్యూస్ ::** పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ

మిగతా 2వ పేజీలో..

## మంత్రి సవిత పొదుపు మంత్రం

### స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి నడచుకుంటూ రాక




**శ్రీ సత్యసాయి జిల్లా,మే16 (చట్టం) న్యూస్ ::** ఇంధన పొదుపులో భాగంగా మంత్రి సవిత.. తన ఇంటి నుంచి నడుచుకుంటూ వెళ్లి స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. పెనుకొండ పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి.. స్వచ్ఛతపై

మిగతా 2వ పేజీలో..

## నెదర్లాండ్స్ పర్యనటలో ప్రధాని మోడీ

- మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం
- సెమీ కండక్టర్ల విషయలంఓ భారత్ దూసుకెళ్తోందని వెల్లడి
- యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన
- మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు






**న్యూఢిల్లీ,మే16(చట్టం) న్యూస్ : :** సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై

మిగతా 2వ పేజీలో..

## ప్లాస్టిక్ వాడకాలకు దూరంగా ఉందాం

### స్వచ్ఛాంద్ర కార్యక్రమంలో మంత్రి ఫరూక్ పిలుపు



నంద్యాల,మే16 **(చట్టం) న్యూస్ ::** 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని గాంధీ చౌక్‌లో శనివారం ప్లాస్టిక్ నిర్మూలిద్దాం పర్యావరణాన్ని కాపాడుదామనే నినాదంతో పురపాలక అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖమంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి పాల్గొని ఎ÷–లాస్టిక్ వ్యర్థాలు అందజేసిన ప్రజలకు నిత్యవసర సరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలకు ఒక కేజీ సేమ్యా ప్యాకెట్, ఒక కేజీ ప్లాస్టిక్ కవర్లకు కేజీ చక్కెర, ఒక కేజీకి 12 గుడ్లు అందజేస్తామన్నారు. నిషేధిత ప్లాస్టిక్ విక్రయించకుండా వ్యాపారులు సహకరించాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ బండి శేషన్న, తహసీల్దార్ శ్రీనివాసులు, మెప్మా పీడీ వెంకట దాస్, ఇంజినీర్లు నాగభూషణ్ రెడ్డి, రసూల్, పవన్ కుమార్, శానిటరీ అధికారులు లక్ష్మీనారాయణ శర్మ ,మురళీధర్, శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఐసెట్-2026 ఫలితాల విడుదల




అమరావతి,మే16 : ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన ఏపీ ఐసెట్-2026 ఫలితాలను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పరీక్షలో మొత్తం 91.41 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు

మిగతా 2వ పేజీలో..

## బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు

### బండి సంజయ్ నివాసాల్లో సోదాలు

### ఐదు బృందాలు ముమ్మర గాలింపు

హైదరాబాద్,మే16 : బండి భగీరథ్ పై పేట్ బషీరాబాద్ పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని బండి సంజయ్ నివాసంలో తనిఖీలు చేపట్టిన సైబరాబాద్ పోలీసులు.. ఢిల్లీ, కరీంనగర్, హైదరాబాద్‌లో పోలీస్ బృందాలుగా గాలింపు కొనసాగిస్తున్నారు. అతని కోసం 5 బృందాలు గాలిస్తున్నాయని తెలిపిన పోలీసులు వెల్లడించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. పోక్సో కేసులో భగీరథ్‌కు మధ్యంతర

మిగతా 2వ పేజీలో..

## ఉగ్రవాదులను ఉసికొల్పితే అంతే సంగతులు

- భూమ్మీద ప్రపంచ పటంలో పాక్ ఉండదు
- పాక్‌ను నేరుగా హెచ్చరించిన ఆర్మీ చీఫ్ ద్వివేదీ



**న్యూఢిల్లీ,మే16 (చట్టం) న్యూస్ ::** ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ భారత్‌పై దాడులు కొనసాగిస్తే ప్రపంచపటంలో పాకిస్థాన్ అస్తిత్వమే ప్రమాదంలో పడుతుందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరించారు. భౌగోళికంగా ఉండాలా లేక చరిత్రలో కలిసిపోవాలా అనేది పాకిస్థాన్ తేల్చుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. భారత్‌పై దాడులు చేసే ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం ఆపాలని ఆయన పాక్‌ను హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో భారత్ ఎలాంటి రాజీకి వెళ్లదని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకునేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని, అందరిపై కఠిన చర్యలు తీసుకుంటుందని పునరుద్ఘాటించారు. అలాగే గతేడాది పహల్గాం

మిగతా 2వ పేజీలో..

# నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ

**మొదటి పేజీ తరువాయి..**

ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు



తయారవుతున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు. ఈయూ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు.

నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యా యనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.

# మైనర్ బాలికను అత్యాచారం చేసిన బండి సాయి భగీరథ ను వెంటనే అరెస్ట్ చేయాలి





- ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలి
- సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/మే 16 ,(చట్టం బ్యూరో) :** మైనర్ బాలికపై అత్యాచారం చేసిన బండి సాయి భగీరథను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు స్థానిక కోతి రాంపూర్ లోని ముకుందలాల్ మిశ్రా భవన్ లో సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ,సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శిలు గుడికందుల సత్యం, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా నాయకులు జిందం ప్రసాద్ లు మాట్లాడుతూ మైనర్ బాలికను అత్యాచారం చేసి గత ఎనిమిది రోజులుగా తప్పించుకు తిరుగుతున్న బండి సాయి భగరద్న ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తన అధికార పలుకుబడిని ఉపయోగించి చేసిన తప్పుదోవ పట్టిస్తున్నాడని ఈ సంఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ బండి సంజయ్ తక్షణమే రాజీనామా చేయాలని అన్నారు.

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఫోక్సో కేసులో నిందితుడిని తక్షణమే కోర్టుకు హాజరు పరిచి విచారణ జరిపించి జైలుకు పంపించాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం సిట్ పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు.

పేదోడికి ఒక న్యాయం, పెద్దోడికి ఒక న్యాయం గా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ ఏక్తా యాత్రలో బండి సంజయ్ తన కొడుకు అయినా సరే తప్పు చేస్తే శిక్షించాల్సిందే అని ప్రగల్భాలు పలుకుతూ తన కొడుకును పోలీసులకు అప్పగించకుండా, కేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. బండి సాయి భగీరథ తప్పు చేయనప్పుడు ఎందుకు తప్పించుకు తిరుగుతున్నాడని? కోర్టు ముందు హాజరై న్యాయ విచారణ ఎందుకు ఎదుర్కోవడం లేదని ప్రశ్నించారు.

బిజెపి భేటీ పడావో బేటి బచావో నినాదాన్ని బండి సంజయ్ బేటా బచావో అనే విధంగా తన కొడుకును రక్షించుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసు యంత్రాంగాన్ని తన రాజకీయ పలుకుబడితో చట్టాన్ని తనకు చుట్టాలుగా మలుచుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. బండి సాయి భగీరథ కి ముందస్తు బెయిల్ ఇప్పించాలని హైకోర్టులోకి తీసేయండి బెయిల్ నిరాకరించిందని అన్నారు. ఇప్పటికైనా బండి సాయి భగీరథకు లుక్ ఔట్స్ నోటీసులు జారీ చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కేసు విచారణ వేగవంతం చేసి తక్షణమే అరెస్టు చేయాలని లేదంటే వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రోజువారి ఆందోళన పోరాట ఉధృతం చేసి బండి సంజయ్ ఇల్లు ను సైతం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు రాయకంటి శ్రీనివాస్,సుంకరి సంపత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగేందర్, SFI జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, మానస,నగర కమిటీ సభ్యులు పున్నం రవి, ఐద్వా జిల్లా నాయకులు ఉప్పునూటి లక్ష్మి, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీనివాస్, NFIW జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టే అంజలి, వామపక్ష నాయకులు శ్రీకాంత్, ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు



**ఎండపల్లి, మే 16 చట్టం. :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గోళ్ల తిరుపతి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో విద్యార్థులకు అందిస్తున్న శిక్షణను, వసతులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి వేసవి శిబిరాల్లో పాల్గొని తమలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఈ శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని, సమయాన్ని వృథా చేయకుండా ఇక్కడ నేర్పించే అంశాలను నేర్చుకోవాలని కోరారు. శిబిర నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం క్రీడాకారులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు గంద్ర ప్రతాప్ రావు,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పుధారి రమేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ సెక్రెటరీ శ్రీకాంత్ రావు,బిసి సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,వార్డ్ సభ్యులు గుండాటి సందీప్ రెడ్డి,నక్క సురేష్,స్థానిక నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్,రేకుంట నర్సయ్య,బొడ్డు సంతోష్,గుమ్ముల అజయ్,దుంపటి సత్యం,మూగల రమేష్,మన్నే జితేందర్, నేరెళ్ళ బుచ్చయ్య, గుమ్మడి శ్రీహరి,ఆశా వర్కర్లు, శిక్షకులు , క్రీడాకారులు పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నారాయణ

**రాయికల్ మే 16 చట్టం :** భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మచ్చ నారాయణను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు సూచన మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా మచ్చ నారాయణ మాట్లాడుతూ తనపై బాధ్యతని నమ్మకం వుంచి ఈ బాధ్యత రావడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, ఎంపీ ధర్మపురి అర్వింద్, అలాగే నియోజక వర్గ ఇంచార్జ్ బోగా శ్రావణి గారికి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, పట్టణ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డికి బిజెపి కుటుంబ సభ్యుల అందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

------



## పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు

**మొదటి పేజీ తరువాయి..**

ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ఉగ్రవాదులను ఉసికొల్పితే అంతే సంగతులు

**మొదటి పేజీ తరువాయి..**

దాడికి ప్రతిస్పందనగా నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ద్వివేది మాట్లాడారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాల ఉనికిని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ప్రపంచానికి తెలియజేశాం. ఉగ్ర స్థావరాలకు సంబంధించిన ఆధారాలు అందజేశాం. పాకిస్థాన్ ఇప్పటికైనా తన తీరు మార్చుకోవాలి. ఆపరేషన్ సిందూర్ రెండో వెర్షన్ మరింత తీవ్ర స్థాయిలో ఉంటుంది. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ పౌరుల రక్షణ, శ్రేయస్సు విషయంలో రాజీ పడదు. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే దీటుగా స్పందిస్తుంది' అని ద్వివేది తేల్చి చెప్పారు. ఒవకేళ పాకిస్థాన్ ఉగ్రవాదులను పోషించి, వాళ్లను ఇండియా మీదకు ఉసి గొల్పుతే, అప్పుడు ఆ దేశం ఈ భూమ్మీద ఉండాలా లేదా అన్న అంశాన్ని వాళ్లే నిర్ణయించు కోవాల్సి ఉంటుందన్నారు. చరిత్రలో ఆ దేశానికి స్థానం ఉండాలంటే ఉగ్రవాదులను పెంచి పోషించరాదన్నారు. మానేక్‌షా సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒకవేళ ఆపరేషన్ సింధూర్ చేపట్టడానికి దారి తీసిన పరిస్థితులు మళ్లీ వస్తే ఏం చేస్తారని ఆయన్ను ప్రశ్నించారు. జనరల్ ద్వివేది తన వ్యాఖ్యల్లో పాకిస్తాన్‌కు నేరుగా వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఇండియా నిలుస్తుందన్నారు. గత ఏడాది మే 7వ తేదీన పాక్‌పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. ఆ తర్వాత పాక్ దాడులు చేసినా.. ఇండియా వాటిని తిప్పికొట్టింది. సుమారు 88 గంటల పాటు రెండు దేశాలు యుద్ధం కొనసాగించాయి. మే 10వ తేదీ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ జరిగింది.

## విదేశీ పర్యటనలపై పన్ను అంటూ కథనాలు

**మొదటి పేజీ తరువాయి..**

వాస్తవమనేదే లేదు. విదేశీ పర్యటనలపై ఆంక్షలు విధించే ప్రశ్నే లేదు. వ్యాపార నిర్వహణ, ప్రజల జీవనాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు మేము కట్టుబడి ఉన్నాము' అని ప్రధాని ఎక్స్ వేదికగా స్పష్టతనిచ్చారు. ప్రధాని పోస్టు తరువాత ఆ వార్తా ఛానల్ కూడా తన కథనాన్ని ఉపసంహరించుకుంది. తమ కథనంలో కచ్చితత్వం లోపించిందని అంగీకరించింది. ఈ తప్పిదానికి విచారం వ్యక్తం చేస్తున్నామంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. దేశంలో ఇంధన రంగంలో గడ్డు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రధాని శుక్రవారం యూఏఈలో పర్యటించారు. భారత్‌లో వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలకు సంబంధించి యూఏఈతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. దేశీయ ఇంధన రంగ భద్రత, ధరల హెచ్చుతగ్గుల నుంచి రక్షణ దిశగా ఈ ఒప్పందం కుదిరింది.

## పేరికం లేని సమాజామే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి..**

మంచి చేస్తుంది. అలవాట్లు మారాలి.. తద్వారా సమాజం మారుతుంది. గత 16 నెలలుగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నాం. వ్యర్థాల నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నాం. ఒకప్పుడు నా పాదయాత్రల సమయంలో చెత్తే ఎక్కువ కనిపించేది. చెత్త నుంచి సంపద సృష్టించడానికి పార్కులు ఏర్పాటు చేశాం. సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్‌ను నిషేధించాలి. గత 23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో మన పిల్లలకు 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి. విశాఖకు గూగుల్ తీసుకొచ్చాం. పరిశ్రమలతో ఉత్తరాంధ్రకే వలసలు రావాలని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. పిల్లలే సంపద అని ఇవాళ చెబుతున్నా. మూడో బిడ్డ పుట్టిన వెంటనే రూ.30 వేలు ఇస్తాం. నాలుగో బిడ్డ పుడితే.. రూ.40 వేలు ఇస్తాం. పిల్లలు భారమనుకోకూడదు.. వాళ్లే సంపద అని గుర్తించాలి. తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తున్నాం. భగవంతుడు కరుణిస్తే.. ఈ మొత్తాన్ని పెంచుతాం అని అన్నారు. గత ఐదేళ్లు గొడ్డలి పార్టీ చేసిన అరాచకం చూశాం. ప్రజల ఆస్తులన్నీ మార్చేసి గందరగోళం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలు చేపట్టాం. భూ తగాదాలు లేకుండా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది.

## తైవాన్‌పై మాట మార్చిన ట్రంప్

**మొదటి పేజీ తరువాయి..**

కారణంగా మేం వేగంగా స్పందించడం కష్టమే. చైనా చాలా శక్తిమంతమైన, పెద్ద దేశం కూడా. ఉద్రిక్తతల విషయంలో చైనా, తైవాన్‌లు సంయమనం పాటించాలి అని ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ట్రంప్ చెప్పారు. వారి స్వాతంత్య్ర ఆకాంక్షల కోసం అంతదూరం ప్రయాణించి మేం యుద్ధం చేయాలని అనుకోవడం లేదన్నారు. చైనా పర్యటన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తైవాన్ సమస్యను సరిగ్గా పరిష్కరించకపోతే.. అమెరికా-చైనా మధ్య ఘర్షణ తలెత్తే ప్రమాదం ఉందని ట్రంప్‌నకు జిన్‌పింగ్ స్పష్టం చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తైవాన్ జలసంధిలో అంతటా శాంతి, స్థిరత్వాన్ని పరిరక్షించడమే ఇరుదేశాల మధ్య ఉన్న అతిపెద్ద విషయమన్నారు. అమెరికా- చైనాలు భాగస్వామ్య దేశాలుగా ఉండాలే తప్పా... ప్రత్యర్థులుగా కాదని అన్నారు. తైవాన్‌ను తనలో పూర్తిగా విలీనం చేసుకోవాలని చైనా కోరుకుంటోంది. తైవాన్ స్వాతంత్ర్యాన్ని అమెరికా బహిరంగంగా వ్యతిరేకించాలన్నది చైనా వాదన. 'తైవాన్ విషయంలో చైనా ఏకపక్ష చర్యలకు దిగరాదు' అని ఇంతకాలం అమెరికా స్పష్టం చేస్తూ వచ్చింది. దానికి భిన్నంగా ఇప్పుడు ట్రంప్ మాట్లాడుతున్నారు. తైవాన్‌కు ఆయుధాలు విక్రయించాలా, వద్దా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పడమూ ఆయన వైఖరిలో మార్పును వెల్లడిస్తోంది.

## మంత్రి సవిత పొదుపు మంత్రం

**మొదటి పేజీ తరువాయి..**

ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ వీధిని పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. అనంతరం సవిత మాట్లాడుతూ.. పరిశుభ్రమైన పరిసరాలతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమని తెలిపారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించాలని ప్రజలకు మంత్రి సూచించారు. షాపుల్లో ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన పెనుకొండ కోసం ప్రజల సహకారం అవసరమని మంత్రి తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దని సూచించారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రతో గ్రామాలు, పట్టణాలు మరింత అందంగా మారుతాయని మంత్రి సవిత పేర్కొన్నారు.

## ఏపీ ఐసెట్-2026 ఫలితాల విడుదల

**మొదటి పేజీ తరువాయి..**

వెల్లడించారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ద్వారా ఫలితాలను చెక్ చేసుకోవచ్చని సూచించారు.

## బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు

**మొదటి పేజీ తరువాయి..**

బెయిల్ ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బాలిక స్టేట్‌మెంట్ ఇప్పటికే పోలీసులు రికార్డు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు మేజిస్ట్రేట్ ఎదుట బాధితురాలి స్టేట్‌మెంట్‌ను మరోసారి రికార్డు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం భగీరథ్ పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో మే 8న పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. బాలిక ఫిర్యాదు మేరకు నమోదైన ఈ కేసులో లైంగిక వేధింపుల ఆరోపణలు ఉన్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ కేసులో విచారణ నిమిత్తం రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయితే పోలీసుల విచారణకు భగీరథ్ గైర్హాజరయ్యారు. అతని ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని, పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. భగీరథ్ కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.

## ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

**మొదటి పేజీ తరువాయి..**

వాడకం వల్ల జరిగే అనర్దాలను, ప్రజలకు జరిగే నష్టాలను వివరించాలని.. దీనిపై సమగ్ర అవగాహనతో ముందుకు వెళ్లాలని అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల ప్రైవేటీకరణ ప్రస్తుత పరిస్థితుల్లో తప్పనిసరి అని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు సబ్సిడీ ఇస్తున్నప్పటికీ.. ఒక్కో బస్సు ధర సుమారు రూ.1.60 కోట్ల నుంచి రూ. 1.70 కోట్ల వరకు ఉందన్నారు. ?ఇంత పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించి బస్సులను కొనుగోలు చేయడం ప్రస్తుతానికి ఆర్టీసీకి, ప్రభుత్వానికి సాధ్యం కాని పనిగా చెప్పుకొచ్చారు. దీనికి బదులుగా బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగిస్తే.. వారే పెట్టుబడులు పెట్టి బస్సులను నడుపుతారన్నారు. దీనివల్ల ఆర్టీసీపై అదనపు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ÷ూష్ట్రంలో సుమారు 10 వేల బస్సులు నడుస్తున్నాయని ఆర్టీసీ ఛైర్మన్ తెలిపారు. వాటన్నింటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలంటే దాదాపు రూ.15 వేల కోట్లు అవసరమని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఆర్టీసీపై ఇప్పటికే ఆర్థిక భారం పెరిగిందన్నారు. ప్రయాణికులకు ఛార్జీలు పెంచే ఆలోచన ఏదీ లేదని స్పష్టం చేశారు. డీజిల్ బస్సులతో పోలిస్తే ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ ఖర్చు చాలా తక్కువన్నారు. ఎలక్ట్రిక్ బస్సుల వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా, నిర్వహణ వ్యయం తగ్గి.. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. రాబోయే రెండు నెలల్లో ఈ ఎలక్టికల్ బస్సులు అందుబాటులోకి వస్తాయని కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు.

# మే 17న చలో మహబూబాబాద్ కార్యక్రమం జయప్రదం చేయండి

**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/ కేసముద్రం 16/మే :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం.

17వ తేదీ న సి.పి.ఐ ( ఎం.ఎల్.) న్యూ డెమొక్రసీ మహబూబాబాద్ జిల్లా సదస్సు నలంద కళాశాలలో జరుగుతుందనీ . ఈ సదస్సుకు అత్యధికం గా పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు అంబేద్కర్ సెంటర్ లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమొక్రసీ పార్టీ కేసముద్రం సబ్ డివిజన్ కార్యదర్శి కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 8దశాబ్దాలు అయినా ప్రజల బతుకులు మారలేద నీ. పేదల మరింత పేదలుగా- ధనవంతులు మరింత ధనవంతులుగా అయ్యారు. దేశ కార్మిక వర్గం 80 సంవత్సరాల నుండి తమ రక్త,మాంసాలతోనిర్మించుకున్న పరిశ్రమల ను ప్రైవేటు పెట్టుబడిదారులకు కారు చౌక గా దోచిపెడు తున్న ది.



గత 1991 నుండి కాంగ్రెస్ పార్టీ మొదలుపెట్టిన నూతన ఆర్థిక వినాలను తర్వాత వచ్చిన ఎన్.డీ.ఏ ప్రభుత్వం వేగవంతం చేసింది. 331 ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన దాదాపు 20 లక్షల కోట్ల ఆస్తులు కేవలం 3,47,439 లకు మాత్రమే దేశీయ బడా పెట్టుబడిదారులు, మరియు బహుళ జాతి సంస్థలకు కట్టబెట్టింది. బడా పెట్టుబడి దారులైన టాటా గ్రూప్, రుస్తుంజి, అంబానీ, లక్ష్మీ మిట్టల్, వేదాంత, ఆదానీ, హిందూజా, బిర్లా లాంటి తదితర పెట్టుబడిదారుల ఆస్తులు 298 బడా పెట్టుబడిదారుల ఆస్తులు లక్షల కోట్లకు చేరుకున్నాయి. ప్రైవేటీకరణతో సంగటిత కార్మికులు అసంఘటిత కార్మికులుగా మారారన్నారు. కార్మిక వర్గం పని భద్రత లేకుండా, అభద్రతాభావంతో, భయంతో బతుకీడుస్తున్నారు. నేటికీ దేశంలో వ్యవసాయ రంగంపై అధిక మంది ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పటికీ 60 శాతం భూమి భూస్వాములు పారిశ్రామికవేత్తలు ధనవంతుల చేతుల్లోనే ఉన్నది. మిగతా 40 శాతం భూమి మధ్యతరగతి, చిన్న, సన్నకారు, రైతుల చేతుల్లో ఉన్నది. బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేటు రంగంగా మార్చుటకు కుట్ర చేస్తున్నది. ఇందులో భాగంగానే మూడు వ్యవసాయ నిరంకుశ, నల్ల చట్టాలను తెచ్చింది. రైతాంగ పోరాటానికి తలవంచి వెనక్కు తీసుకున్నట్టుగా ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే ఆ నల్ల చట్టాలు అనబడే బిల్లు రైతు మెడపై కత్తి లాగా వేలాడుతూనే ఉన్నది. దానిని దొడ్డి దారిన అమలు చేయుటకు కుట్ర చేస్తూనే ఉందన్నారు. రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలలో... మద్దతు ధరలు చట్టబద్ధం చేయాలని డిమాండ్ ఉంది. దాన్ని అమలు చేయాలి. మార్కెట్లో అధికారులు, దళారులు, వ్యాపారులు కుమ్మక్కై అవకతవక తూకాలతో కోట్లాది రూపాయలను రైతుల నుండి దోచుకుంటున్నారు.

ఐకెపి, మార్క్ ఫెడ్, సిసిఐ, కేంద్రాలు దోపిడీ కేంద్రాలుగా మారినవి. పాలకులు మాత్రం దేశ విదేశీ శక్తుల సేవలో మునిగిపోయారు. దేశ ప్రజల మీదనే యుద్ధాన్ని ప్రకటించి దేశ ఖనిజ సంపదదోచు కునేందుకు, మధ్యభారతం లోని ఆదివాసీలపై యుద్ధాన్ని ప్రకటించి, వారిని పరాయి దేశాల కాంది శీకులుగా కొనసాగిస్తున్నారు. మరోపక్క ఎన్నో ఏళ్ల నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడులుగా మార్చి, రాబోయే కాలంలో కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా, కట్టు బానిసలుగా మార్చే కుట్ర జరుగుతున్నది. దేశంలో అత్యధిక ప్రజల ఉపాధి హామీగా ఉన్న "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం" స్థానంలో జి-రాం-జి పథకాన్ని తీసుకొచ్చారు. క్రమేపి ఈ పథకాన్ని రద్దు చేయుటకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. అలాగే తెలంగాణ విభజనచట్టంలో పొందుపరిచిన జీవో ప్రకారం సీతారామ ప్రాజెక్టు ద్వారా బయ్యారం పెద్ద చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్గా చేసి ఈ ప్రాంత రైతాంగానికి రెండు పంటలకు సరిపడా నీరు అందించాలి. మహబూబాబాద్ లో రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపోను తక్షణమే ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ,ప్రజా ఉద్యమాలనునిర్వహించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పిలుపు నిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల జిల్లా,మండల నాయకులు పెద్ద మౌలాన.చిన్న మౌలాన. కరీం .ఇమామ్.హుస్సేన్.చిన్న హుస్సేన్. సైదాబి. బీబీ. పర్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందు బాటులో సదుపాయాలు వుండాలి

**తహశీల్దార్ నాయబ్**

**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/ కేసముద్రం 16 /మే :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు (పీ . పీ.సీ సెంటర్ పీ. ఏ. సీ.ఏ. స్.డ ఐ. కే. పీ) నిర్వహణపై సమావేశం అవగాహన సదస్సు తహసీల్దార్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో అన్ని అనగా (11) పి.పి.సీ.సెంటర్ల ఇంచార్జులు, సీఈఓలు మండల వ్యవసాయ అధికారి , ఏఈవోలు, ఐకేపీ ఏపీఎం, స్థానిక సీఐ ఆఫ్ పోలీస్ ఎస్సై అఫ్ పోలీస్ ,నాయబ్ తహసీల్దార్ గిర్ధవార్లు మరియు జి.పి.వో లు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు, నిల్వ మరియు తరలింపు అంశాలపై క్రింది సూచనలు ఇవ్వబడినవి:

సూచనలు:

1. కేసముద్రం మండలంలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో బేసిక్ సదుపాయాలు అనగా:

1.తాగునీరు

షేడ్ / టెంట్

విద్యుత్ సౌకర్యం

కచ్చితంగా ఉండవలెను.

2. ప్రతి సెంటర్‌కు వచ్చిన ప్రతి రైతు ధాన్యం కుప్పను అరివాల్ రిజిస్టర్‌లో రైతు వివరాలతో పాటు తేమశాతం కూడా నమోదు చేయవలెను.

3. నమోదు చేసిన ధాన్యాన్ని ప్రతిరోజు తేమ శాతం తేమశాతం చెక్ చేయవలెను. తేమ శాతం 17% వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా వాహనం లో లోడ్ చేసి మిల్లుకి తరలించాలి.

4.ట్యాబ్ ఎంట్రీలో "సన్న రకం" నమోదు చేసి "దొడ్డు రకం" మిల్లులకు పంపరాదు.

అలా చేసినట్లయితే సంబంధిత సెంటర్ ఇన్‌చార్జ్‌పై చర్యలు తీసుకోబడును.

5. ధాన్యం బరువును కచ్చితంగా తూకం వేయవలెను.

6. వేమెంట్ బరువు మరియు వాస్తవ బరువు ఒకే విధంగా ఉండవలెను.

7. ఎక్కువ బరువు చూపించి తక్కువ బరువుతో బిల్లులు పంపరాదు.

8. ప్రస్తుతం సైక్లోన్ వర్ష సూచన ప్రభావం ఉన్నందున ధాన్య నిల్వలను ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించవలెను.

9. ధాన్యం మిల్లులకు పంపే ముందు సరైన నాణ్యత ప్రమాణాలు పాటించి, సరైన ట్యాగింగ్ మరియు కాంటా ప్రక్రియ పూర్తి చేయవలెను.

10. ట్రాన్స్‌పోర్ట్ విషయంలో గ్రామంలోని అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను వినియోగించి త్వరితగతిన ధాన్యాన్ని మిల్లులకు తరలించవలెను.

11. తేమ శాతం నిబంధనలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్నే మిల్లులకు పంపవలెను.

12. తూర్పార పట్టిన తర్వాత మాత్రమే కాంటా వేయవలెను.

13. ట్రాన్స్‌పోర్ట్ సంబంధిత ఇబ్బందులు లేదా గన్ని బ్యాగులు ఏమైనా షార్ట్ ఫాల్ ఉన్నచో లేదా ధాన్యం తరలింపు విషయం లో ఇంకా ఎటువంటి సమస్య ఉన్నచో స్థానిక తహసీల్దార్ జి. వివేక్ గారికి ఫోన్ ద్వారా లేదా వాట్స్ అప్ ఫోన్ నెంబర్: 7995074780, సీఐ కేసముద్రం సత్యనారాయణ ఫోన్ : 8712667630 మరియు ఎస్సై కె. క్రాంతి కిరణ్ ఫోన్: 871256954 గారికి తెలియజేయవలెను. అవసరమైన ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాటు చేయబడును.

14. ధాన్యాన్ని సెంటర్లలో ఎక్కువసేపు నిల్వ ఉంచకుండా వెంటనే మిల్లులకు పంపించవలెను.

15. లో-లైయింగ్ ఏరియాల్లో ఉన్న ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు నిల్వ కాకుండా కాలువల మాదిరిగా పారతో తీయవలెను.

16. వర్ష సూచనలు ఉన్నందున ధాన్యం కుప్పలను టార్పాలిన్‌తో సురక్షితంగా కప్పివేయవలెను. ప్రతి సెంటర్ లో కనీసం (50) టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలి వారు అన్నారు.

# కష్టకాలంలో చేయూతగా నిలిచిన సమ్మిగౌడ్ ఫౌండేషన్..

- **నాగేంద్ర చారి కుటుంబానికి 75 కిలోల బియ్యం పంపిణీ..**
- **అందుబాటులో లేకపోయినా అండగా నిలిచిన సేవాభావం..**
- **ఉప్పరపల్లి గ్రామంలో మానవత్వాన్ని చాటిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ సభ్యులు**

**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం 16/మే :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎటురోజు నాగేంద్ర చారి భార్య ధనమ్మ బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన విషయం తెలుసుకొని పరమార్శించిన సమ్మిగౌడ్ ఆ మరుసటి రోజు ధనమ్మ కుటుంబ ఆర్థిక పరిస్థితి త స్థానిక వార్డు సభ్యులు పద్మవెంకన్న, తండ సంపత్ లు మరియు ఫౌండేషన్ సభ్యులు సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ కి విషయం




తెలియజేయజేసి కొంత సహాయం అందించాలని కోరగా వెంటనే స్పందించిన సమ్మిగౌడ్ 75 కిలోల బియ్యాన్ని వారి ఫౌండేషన్ అనుచరులతో స్థానిక గ్రామ వార్డు సభ్యులు, పెద్దల ద్వారా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ "సమస్యల సమయంలో తోడు నిలిచే వారే నిజమైన మనుషులు" అని సమ్మిగౌడ్ ఫౌండేషన్ సేవలను అభినందించారు. కుటుంబానికి సమ్మిగౌడ్ ప్రత్యక్షంగా అందుబాటులో లేకపోయినా తమ వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.

నాగేంద్ర చారి తో పాటు ఆమె కుమారులు రాజు చారి, పరిపూర్ణ చారి, శరత్ చారిలకు ఫౌండేషన్ సభ్యులు ధైర్యం చెబుతూ, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఈ సేవా కార్యక్రమం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమం లో 8వ వార్డు సభ్యురాలు పలుస పద్మ వెంకన్న గౌడ్,9వ వార్డ్ సభ్యులు తండా సంపత్, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకన్న,అడప రమేష్, నాలాగుర్తి ఉప్పలయ్య, కంది పాపయ్య, సత్యనారాయణ చారి, కట్ల పాపయ్య, కోమాకుల రమేష్, కంది సుధాకర్, మంద విక్రమ్,తండ రామయ్య, తండా శ్రీనివాస్, పబ్బతి సారంగం, గంట రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్

**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/ కేసముద్రం 16/మే :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో పలుస స్వప్న సంపత్, వార్డు సభ్యులు పల్స పద్మ వెంకన్నలు నూతన ఇంటి గృహప్రవేశానికి గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ను ఆహ్వానించగా వారి ఆప్యాయత అనురాగాల ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశానికి హాజరై వారి కుటుంబాలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సంపన్నులై సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారి కుటుంబాలకు నూతన వస్త్రాలు బహుకరించారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకన్న,వార్డు సభ్యులు సంపత్ కుమార్,సింగిల్ విండో డైరెక్టర్ పబ్బతి సారంగం,విద్యా కమిటీ చైర్మన్ తండ శ్రీనివాస్, బట్టు వీరస్వామి, చింతకాయల వీరభద్రం, బండారు వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్..**



**ఎండపల్లి, మే 16 చట్టం. :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కొత్త పాత తేడా లేకుండా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన గెల్లు చంద్రశేఖర్ ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేసుకోని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం సూచనలు పాటిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మండలంలో పార్టీ బలోపేతానికి పనిచేయాలని మంత్రి సూచించారు. గతంలో పనిచేసిన నాయకులతో పాటు కార్యకర్తలను విస్మరించకుండా పార్టీ నియమాలను లోబడి పనిచేస్తు వచ్చే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని మండల కేంద్రంలో విజయవంతం చేద్దాం ;

**మండల సిపిఎం పార్టీ పక్షాన కార్మిక వర్గానికి పిలుపు ;**



**బోయిన్ పల్లి మండలం /మే 16,( చట్టం బ్యూరో) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలో ఈరోజు సిపిఎం పార్టీ పక్షాన కార్మికుల ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి వర్ధంతి, పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈనెల 19వ తేదీన మంగళవారం రోజు బోయిన్పల్లి మండలం కేంద్రంలో ఉదయం 10 గంటల వరకు అంబేద్కర్ చౌరస్తా వద్దకు, కార్మికులు తరలివచ్చి,విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ పక్షాన కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు బోయిన్పల్లి మండల కేంద్రం హమాలీ కార్మికులు జగన్, లచ్చయ్య, అంజయ్య, సురేష్, తదితర కార్మికులు పాల్గొనడం జరిగింది.

# ఏఐ టూల్స్ పై అధ్యాపకులకు శిక్షణ




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/మే 16 ,(చట్టం బ్యూరో ) :** శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి) కరీంనగర్. శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి) కరీంనగర్ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో విద్యా వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆరవ రోజు కార్యక్రమాలు విద్యా వారోత్సవ కార్యాచరణ ప్రణాళికను అనుసరించి సాంకేతిక అవగాహన అధ్యాపకుల సామర్థ్యాభివృద్ధి సృజనాత్మకత మరియు విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆధునిక విద్య అవసరాలకు అనుగుణంగా అధ్యాపకుల కోసం ఏఐ టూల్స్ పై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించబడింది డాక్టర్ ఆర్ కిరణ్ ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించి బోధన పరిశోధన విద్యానిర్వహణలో ఏఐ ఆధారిత సాధనాల వినియోగంపై అవగాహన కల్పించారు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా కల్చరల్ అండ్ ఇన్నోవేషన్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక, కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ నిర్వహించబడింది. ఆరవ రోజు జరిగిన ఈ కార్యక్రమాల్లో భాగంగా సదస్సులు, అధ్యాపక శిక్షణ, పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజా పాలన విద్యా వారోత్సవాల లక్ష్యాలను సమర్థవంతంగా కళాశాల ముందుకు తీసుకెళ్లింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నితిన్ పాఠక్ ,టిరాజయ్య ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ హర్జోత్ కౌర్ ,స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ మల్లారం శ్రీనివాస్ రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ టి శ్రీనివాస్ ,డాక్టర్ మల్లారెడ్డి, వివిధ విభాగాల అధిపతులు జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్లు అర్జున్ పడాల తిరుపతి రాజేందర్ వెంకటేశ్వర్లు తదితర అధ్యాపకులు బోధనేతర సిబ్బంది , పాత్రికేయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్ట్..క్రాఫ్ట్..కల్చరల్ దినోత్సవం

**కొడిమ్యాల, మే 16(చట్టం) :** ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక - 2026 విద్యా వారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యాశాఖ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని డీసీఈబీ భవన్ లో ఆర్ట్, క్రాఫ్ట్, కల్చరల్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు వారు తయారు చేసిన పలు రకాల ఆర్ట్, క్రాఫ్ట్ నమూనాలు ఈ ప్రదర్శనలో ప్రదర్శించి వాటిని తయారు చేసిన విధానాన్ని, పెయింటింగ్స్ గూర్చి అధికారులకు వివరించారు. కల్చరల్ యాక్టివిటీలో భాగంగా పలువురు విద్యార్థినులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం జిల్లా విద్యాధికారి కె.రాము చేతుల మీదుగా విద్యార్థులకు షీల్డ్, పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్, డీసీఈబీ అధికారులు, పీఆర్టీయూ నాయకులు, ఆయా పాఠశాలల ఆర్ట్, క్రాఫ్ట్ ఇన్స్ట్రక్టర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భోజ్‌శాల వద్ద భద్రత కట్టుదిట్టం

### హైకోర్టు తీర్పుతో జిల్లా యంత్రాంగం చర్యలు



భోపాల్,మే16(ఆర్ఎన్ఎ): భోజరాజు కాలంలో ఏర్పాటు చేసిన భోజశాల కాలక్రమంలో ఇస్లాం దాడుల్లో కనుమరుగయ్యింది. దానిని ముస్లింలు స్వాధానం చేసుకున్నారు. ఆనాటి నుంచి ఆ వివాదం కొనసాగుతూనే ఉంది. ఇది సరస్వతీమాత ఆలయంగా హిందువుల విశ్వాసం. తాజాగా మధ్యప్రదేశ్‌లోని వివాదాస్పద భోజ్‌శాల కాంప్లెక్స్ హిందూ ఆలయానికి చెందుతుందని ఆ రాష్ట్ర హైకోర్టు శుక్రవారం నాడు సంచలన తీర్పు వెలువరించింది. మసీదు నిర్మాణం కోసం ముస్లింలు ప్రత్యామ్నాయ స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు జస్టిస్ విజయ్ కుమార్ శుక్లా, జస్టిస్ అలోక్ అవస్థితో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. అక్కడ సరస్వతిదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆలయాన్ని సందర్శించే ప్రజలకు తగిన వసతులు కల్పించాలని సూచించింది. భోజ్‌శాల కాంప్లెక్స్‌ను స్వాధీనం చేసుకోవాలని కేంద్ర పురావస్తు శాఖను ధర్మాసనం ఆదేశించింది. ఈ చారిత్రక కట్టడం పరిరక్షణ, భద్రత, మతపరమైన ఆచారాల నియంత్రణకు సంబంధించి పురావస్తు శాఖకు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించింది. 1958 నాటి ఎఎస్ఐ చట్టం ప్రకారం, ఈ ఆస్తుల బాధ్యతలను ఎఎస్ఐ నిర్వర్తిస్తుందని ధర్మాసనం తెలిపింది. భోజ్‌శాల ఆలయ వ్యవహారాలు, పరిపాలనపై కేంద్ర ప్రభుత్వం, పురావస్తు శాఖ సంయుక్తంగా తుది నిర్ణయం తీసుకుంటాయని తెలిపింది. భవిష్యత్తులో ఈ కట్టడం చారిత్రక నేపథ్యం దెబ్బతినకుండా ఎఎస్ఐ పర్యవేక్షణలో నిర్వహణ కొనసాగుతుందని ధర్మాసనం తెలిపింది. పురావస్తు శాఖ ఇటీవల సమర్పించిన రెండు వేల పేజీల సర్వే నివేదికను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. మసీదు నిర్మాణం కంటే ముందే అక్కడ పర్మార్ రాజుల కాలం నాటి ఆలయం ఉండేదని, పాత ఆలయ భాగాలతోనే మసీదు నిర్మించారని పురావస్తు శాఖ నివేదికలో పేర్కొంది. ఈ ఆధారాలనే ధర్మాసనం ప్రామాణికంగా తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించి సవాలు చేస్తామని ముస్లిం గ్రూపు ప్రకటించింది. మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేస్తుందన్న విశ్వాసం తమకు ఉందని ఎఐఎంఐఎం నేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసి సోషల్ మీడియాలో పేర్కొన్నారు. కోర్టు తీర్పు నేపథ్యంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ధార్ జిల్లాలో భద్రతను కట్టుదిట్టం చేసింది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ధార్‌లోని భోజ్‌శాల ఆలయం- కమల్ మౌలా మసీదు కాంప్లెక్స్ పరిసరాల్లో దాదాపు 1,200 మంది పోలీసులను మోహరించారు. వివాదాస్పద ప్రదేశాల్లో అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన కంటెంట్‌ను వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ధార్ కలెక్టర్ రాజీవ్ రంజన్ మీనా హెచ్చరించారు.

## నీట్ పేపర్ లీకుకు మరొకరు బలి

### ఆందోళన కలిగిస్తున్న విద్యార్థుల ఆత్మహత్యలు

**జయపుర,మే16 :** నీట్-యూజీ 2026 పేపర్ లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ లీక్‌వల్ల పరీక్ష రద్దవడంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా రాజస్థాన్‌లోనూ ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయాడు. ఈ పరీక్షలో 650 మార్కులు వస్తాయని తన కుమారుడు చెప్పాడంటూ అతడి తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఝున్‌ఝున్ జిల్లాకు చెందిన ప్రదీప్ మహిచ్.. తన ఇద్దరు సోదరులతో కలిసి సికార్‌లో నివసిస్తున్నాడు. అక్కడే నీట్ పరీక్ష కోసం ఒక ప్రైవేటు ఇన్‌స్టిట్యూట్‌లో కోచింగ్ తీసుకున్నాడు. మే 3న జరిగిన నీట్- యూజీ పరీక్ష రాశాడు. అయితే, శుక్రవారం మధ్యాహ్నం అతడు తన గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీన్ని గమనించిన అతడి సోదరి వెంటనే స్థానికుల సహాయంతో సమీప ఆస్పత్రికి తరలించగా, అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. నీట్ పరీక్షను బాగా రాసినట్లు తన కుమారుడు చెప్పాడని, 650 మార్కులు వస్తాయన్నాడని ప్రదీప్ తండ్రి పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రభుత్వ సీటు ఖాయమని గట్టి నమ్మకంతో ఉన్నాడంటూ ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. పరీక్ష రద్దవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. నీట్ పరీక్ష రద్దు నేపథ్యంలో దిల్లీ, యూపీల్లోనూ విద్యార్థుల ఆత్మహత్యల ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు.

## ఐసిసి టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

### నైజీరియాతో కలసి అంతమొందించిన అమెరికా

మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదిని అంతమొందించినట్లు ట్రంప్ ప్రకటన

వాషింగ్టన్,మే16(ఆర్ఎన్ఎ): ఉగ్రసంస్థ ఐసిస్‌కు చెందిన మరో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టును మట్టుపెట్టామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. నైజీరియా దళాలతో కలిసి అమెరికా దళాలు ఐసిస్ టెర్రరిస్టు అబూ బిలాల్ అల్ మినుకీని అంతం చేశాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలను పర్యవేక్షించే అతడు సంస్థలో నెం.2 నాయకుడిగా ఉండేవాడని ట్రంప్ చెప్పారు. ఆఫ్రికాలో దాక్కుంటే తనను ఎవరు ఏమీ చేయలేరని అతడు భావించాడని అన్నారు. కానీ అతడి సమాచారం తమకు నిత్యం అందుతూనే ఉందన్న విషయాన్ని మాత్రం పసిగట్టలేకపోయాడని ఎద్దేవా చేశారు. ఆఫ్రికా ప్రజలకు అతడి పీడ విరగడయ్యిందని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. అతడి ఉగ్రనీడ తొలగిపోయిందని చెప్పారు. అబూ బిలాల్ అంతంతో ఐసిస్ గ్లోబల్ కార్యకలాపాలకు కూడా పెద్ద దెబ్బతగిలిందని చెప్పారు. ఈ మిషన్‌లో అమెరికా దళాలకు సహకరించిన నైజీరియా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అమెరికా, నైజీరియా సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అతడి మృతితో ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలు మరింత బలహీనమవుతాయని ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. నా ఆదేశాల మేరకు అమెరికా బలగాలు, నైజీరియా భద్రతా బలగాలు ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టాయి. ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న మినూకి ఆఫ్రికాలో దాక్కోగలనని భావించాడు. కానీ మా గూఢచార వర్గాలు అక్కడా ఉన్నాయనే విషయం తెలుసుకోలేక పోయాడు. ఇక అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు. అమెరికన్లు లక్ష్యంగా ఆపరేషన్లకు ప్లాన్ చేయడంలో సహకరించలేడు. అమెరికాతో కలిసి పనిచేసిన నైజీరియా ప్రభుత్వానికి థాంక్స్‘ అని ట్రంప్ రాసుకొచ్చారు. నైజీరియాలో జన్మించిన మినూకి ఇస్లామిక్ స్టేట్ వెస్ట్ ఆఫ్రికా ప్రావిన్స్ సీనియర్ కమాండర్. ఇస్లామిక్ స్టేట్ తరపున టెర్రర్ సెల్స్‌కు సూచనలు ఇవ్వడం, అంతర్జాతీయ నిధులను దారి మళ్లించడం వంటి కార్యకలాపాల్లో పాల్గొనేవాడు. ఆ ఆరోపణలతో 2023లో అమెరికా అతడిని ఉగ్రవాదిగా గుర్తించింది.

## 22న నాటి మ్యాచ్ కోసం నకిలీ యాప్‌లు

### జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించిన సిపి

**హైదరాబాద్,మే16 :** మే 22న ఉప్పల్ వేదికగా జరగనున్న ఎస్ఆర్‌హెచ్, ఆర్సీబీ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్‌ను సైబర్ కేటుగాళ్లు తమకు అనుకూలంగా మలచుకుంటున్నట్లు సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ‘సోషల్ మీడియా వేదికగా ఐపీఎల్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి అనేక ప్రకటనలు దర్శనమిస్తున్నాయి. అధికారిక టికెటింగ్ భాగస్వామి అయిన ’డిస్ట్రిక్ట్‘ యాప్‌ను పోలిన రంగులు, లోగోలతో ఉన్న నకిలీ యాప్‌లను సృష్టించి, తక్కువ ధరకే టికెట్లు ఇస్తామంటూ ఊరిస్తున్నారు. ఫేక్ యాప్స్‌తో తస్మాత్ జాగ్రత్త. మ్యాచ్ చూడాలనే ఉత్సాహంతో సోషల్ మీడియాలో వచ్చే అనధికార లింకులను నమ్మి మోసపోవద్దు. ఇలాంటి ఫేక్ యాప్స్, వెబ్‌సైట్లపై నిఘా ఉంచాం. ఎవరికైనా ఇలాంటి యాప్స్, వెబ్‌సైట్ల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి‘ అని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

-----

# బంగారం ధరల్లో పతనం

- పదిగ్రాములపై రూ.980ల మేర తగ్గిన ధర
- రూపాయి మారకం కనిష్టానికి చేరిక

**న్యూఢిల్లీ,మే16 :** భారత్‌లో శనివారం కూడా బంగారం, వెండి ధరల్లో పతనం కనిపించింది. అంతర్జాతీయ అనిశ్చితులకు తోడు యూఎస్ డెట్ సెక్యూరిటీలపై రాబడులు పెరగడం, డాలర్ బలపడుతున్న నేపథ్యంలో దేశంలో బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర శుక్రవారంతో పోలిస్తే రూ.980ల మేర తగ్గి రూ.1,56,930కు పడిపోయింది. 22 క్యారెట్ల ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.900ల మేర తగ్గి రూ.1,43,850కు చేరుకుంది. నగరంలో కిలో వెండి ధర రూ.15 వేల మేర తగ్గి రూ.2.9 లక్షలకు దిగింది. దేశవ్యాప్తంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సగటున రూ.950 మేర తగ్గింది. వెండి ధరలో రూ.10 వేల మేర కోత పడింది. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,60,910కు చేరుకుంది. 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,47,500 వద్ద ట్రేడవుతోంది. న్యూఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,57,080గా, 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,44,000గా ఉంది. ముంబైలో 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,930కు చేరుకోగా 22 క్యారెట్ల వెండి ధర 1,43,850కు చేరింది. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో కిలో వెండి ధర రూ.3 లక్షల మార్కు దిగువకు చేరుకుంది. చెన్నైలో గరిష్ఠంగా కిలో వెండి రూ.2.9 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇదిలావుంటే భారత కరెన్సీ సరికొత్త జీవితకాల కనిష్ఠ స్థాయికి పతనమైంది. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ శుక్రవారం ఒక దశలో 50 పైసలు క్షీణించి రూ.96.14కు చేరుకుంది. డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు రూ.96 మార్క్‌ను దాటడం ఇదే తొలిసారి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలతోపాటు అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మళ్లీ పెరగడం, డాలర్ బలోపేతం, దేశీయంగా ధరలు మరింత ఎగబాకవచ్చన్న ఆందోళనలు ఇందుకు ప్రధాన కారణమయ్యాయి. అయితే, ఆర్‌బీఐ జోక్యంతో రూపాయి మళ్లీ కాస్త కోలుకుంది. దాంతో డాలర్‌తో మారకం రేటు 17 పైసల నష్టంతో రూ.95.81 వద్ద ముగిసింది. ఇది కనిష్ఠ ముగింపు స్థాయి కూడా. గురువారం సెషన్‌లో డాలర్‌తో రూపీ మారకం రేటు 2 పైసలు లాభపడి రూ.95.64 వద్ద క్లోజైంది. అంతర్జాతీయంగా ఆరు ప్రధాన కరెన్సీలతో పోలిస్తే డాలర్ ఇండెక్స్ 0.34 శాతం పెరిగి 99.15 స్థాయిలో ట్రేడైంది. బ్రెంట్ ముడి చమురు బ్యారెల్ ధర ఒక దశ లో 3.14 శాతం పెరిగి 109.04 డాలర్లకు చేరుకుంది. 6 రోజుల్లో 2 శాతం డౌన్: గడిచిన 6 ట్రేడింగ్ సెషన్లలో డాలర్‌తో రూపాయి మారకం విలువ దాదాపు 2 శాతం క్షీణించింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 6 శాతానికి పైగా పతనమైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, దాంతో చమురు ధరలు 100 డాలర్ల పైకి ఎగబాకడం, మన ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడుల నిరవధిక ఉపసంహరణ, ద్రవ్యోల్బణ భయాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) ప్రవాహం తగ్గడం వంటి అంశాలు మన కరెన్సీపై ఒత్తిడి పెంచాయని ఫారెక్స్ వర్గాలు పేర్కొన్నాయి. కాగా రూపాయిపై ఒత్తిడి కొనసాగనుందని మిరే అసెట్ షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ అనూజ్ చౌదరి అన్నారు. మున్ముందు సెషన్లలో డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు రూ.95.60-96.20 శ్రేణిలో కదలాడవచ్చన్నారు.

# కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం

- రోడ్డు దాటుతున్న కూలీలపై దూసుకెళ్లిన టిప్పర్
- ప్రమాదంలో నలుగురు మహిళా కూలీల దుర్మరణం
- ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటి సిఎం

**కాకినాడ,మే16 :** జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కోవూరు బ్రిడ్జి వద్ద శనివారం జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు ఉపాధి హామీ కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు దాటుతున్న కూలీలను.. టిప్పర్ లారీ బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉపాధి హామీ పనుల నిమిత్తం కూలీలు రోడ్డు దాటుతున్నారు. అదే సమయంలో వేగంగా దూసుకొచ్చిన ఓ టిప్పర్ లారీ వారిపైకి దూసుకెళ్లింది. లారీ వేగాన్ని నియంత్రించలేకపోవడంతోనే ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. చనిపోయిన కూలీలు.. సత్యవతి, కృష్ణమ్మ, చిట్టెమ్మ, అన్నవరంగా గుర్తించారు. వీరంతా స్థానిక చీడిగ ప్రాంతానికి చెందినవారని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (ఉఉఉ)కి తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో మృతుల గ్రామాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం పనులకు వెళ్తున్న నలుగురు మహిళా కూలీలు ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాద ఘటనపై సమాచారం అందిన వెంటనే మంత్రి నారాయణ స్థానిక అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఎలాంటి లోటు రాకుండా, తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని, వైద్య అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. ఘోర రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నలుగురు మహిళా ఉపాధి హామీ శ్రామికులు మృతి చెందడం బాధాకరమని అన్నారు. చీడిగ గ్రామానికి చెందిన ఆరుగురు మహిళా శ్రామికులు రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు చెప్పారని డిప్యూటీ సీఎం తెలిపారు. పని ప్రదేశంలో ఇలాంటి విషాదకర ఘటన జరగడం తీవ్రంగా కలచివేసిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కాకినాడ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు వెల్లడించారు. బాధితులు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చెప్పారు. మృతి చెందిన శ్రామికుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పెంచిన పరిహారం రూ.4 లక్షలను త్వరితగతిన అందజేస్తామని తెలిపారు. లాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.2 లక్షల సహాయంతో పాటు పీఎం సురక్ష యోజన, పీఎం జీవన్ జ్యోతి యోజన కింద లభించే బీమా మొత్తాన్ని కూడా అందిస్తామని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రహదారుల పక్కన జరుగుతున్న ఉపాధి పనుల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు.

## త్రాగునీటి సమస్య తీర్చండి

### మాజీ మంత్రివర్యులు సాకే శైలజనాథ్

**నార్పల మే 16, (చట్టం) న్యూస్ :** నార్పల మండలం నడిమిదొడ్డి గ్రామ దళిత కాలనీలో నెలలుగా కొనసాగుతున్న త్రాగునీటి సమస్యపై సింగనమల సమన్వయకర్త, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ స్పందించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసు కునేందుకు ఆయన కాలనీలో ప్రత్యక్షంగా పర్యటించి పరిస్థితిని పరిశీలించారు.

ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు,బండ్లపల్లి ఎంపీటీసీ గొల్లపల్లి శంకర్,బీసీ సెల్ కన్వీనర్ పట్నం పనీంద్ర, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్,చిగిచెర్ల రామయ్య తదితర నాయకులు ప్రజల సమస్యలను తెలుసు కున్నారు.నీటి సమస్యపై వెంటనే స్పందించిన మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ ఆర్డబ్ల్యూ ఏఈతో ఫోన్ ద్వారా మాట్లాడి గ్రామంలో కొత్త బోరు ఏర్పాటు చేసి పైప్‌లైన్ ద్వారా తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే తక్షణ ఉపశమనం కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.దీంతో కాలనీ వాసులు తమ సమస్యపై నాయకులు స్పందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

## వేములవాడ ఆర్డీఓ కుమారిని కలిసిన సామాజిక సేవకులు

### సింగిరెడ్డి బాల మల్లు



**బోయిన్ పల్లి మండలం /మే 16 , ( చట్టం బ్యూరో) :** బోయిన్ పల్లి మండలంలో సామాజిక సేవకులు యువ నేత సింగిరెడ్డి బాలమల్లు వేములవాడ ఆర్డీఓ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

---------

## హోమియో వైద్యశాలలో ఉచిత యోగా శిక్షణ

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మే 16 చట్టం ప్రతినిధి :

- వేసవి సెలవుల్లో యోగా శిక్షణ
- ప్రభుత్వ హోమియో వైద్యశాల ఆగిరిపల్లి నందు - యోగాంధ్ర - 2026 కొరకు యోగా శిక్షణ తరగతులు ప్రారంభించారు.





జూన్-21-2026 యోగాంధ్ర పోటీలకు, పిల్లలు, పెద్దలు సిద్ధపడాలని కోరుచున్నారు. ఈ కార్యక్రమం ప్రతీరోజు ఉ 10:00 - 12:00 వరకు ఆసుపత్రి యోగా ప్రాంగణంలో యోగా గురువులు శ్రీ. టి. వి. కుమార్ వెంకప్పారావు మరియు వీ. జ్యోతి కుమారి గారి ఆధ్వర్యంలో పోటీలకు శిక్షణ జరుగుతుంది. ఈ అవకాశాన్ని అందరూ ఉప యోగించుకోవాలని కోరుకున్నారు. ఆసక్తి కలవారందరూ శిక్షణ తరగుతులను హాజరు కావాల్సిందిగా కోరుచున్నామని ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డాక్టర్ రజిత అన్నారు.

## ధాన్యం సేకరణలో పూర్తి వైఫల్యం: వేముల

# రైతు సమస్యలపై అదే నిర్లక్ష్యం

నిజామాబాద్,మే16(ఆర్ఎన్ఎ): ధాన్యం కొనుగోళ్లు, తరలింపులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫల మయ్యిందని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శించారు. సిఎం రేవంత్ సమీక్షించినా పరిస్థితిలో మార్పు లేదన్నారు. మక్కులు, వరి ధన్యం కొనుగోలు చేసి, సకాలంలో తరలించకపోవడంతో రైతులు నానా అగచాట్లు పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు ప్రతి వర్గానికి ఆకర్షణీయమైన హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చా క రైతులు, వృద్ధులు, మహిళలు, నిరుద్యోగులను ఇలా అందరినీ మోసం చేసిందని మండిపడ్డారు. జొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి, రైతులకు మద్దతు కల్పించాలని డిమాండ్ చేసారు. రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నా మం÷-తరులకు కనిపించడం లేదా అని అన్నారు. రైతులను పట్టించుకోని కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతు భరోసా పేరుతో ఏడాదికి రూ. 15 వేల సాయం, కౌలు రైతులకు ఆర్థిక భరోసా, వరికి బోనస్, ప్రతి పంటకు మద్దతు ధర, రైతుబీమా కొనసాగింపు, వృద్ధులకు పింఛన్ల పెంపు, మహిళలకు భరోసా, నిరు ద్యోగులకు ఉపాధి అవకాశాలు అంటూ అనేక హామీలు ఇచ్చిందని గు ర్తుచేశారు. కానీ నేడు రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదన్నారు.

వృద్ధులకు భరోసా అందడం లేదని, యువతకు ఉద్యోగ అవకాశాలు కనిపించడం లేదని, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందన్నారు.

# చంపుతామని బెదిరిస్తూ వసూళ్లు...

## కరీంనగర్ లో గ్యాంగ్ అరెస్ట్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 16 ,(చట్టం బ్యూరో) :** బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్న గ్యాంగ్ పై కరీంనగర్ రూరల్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. జల్సాల కోసం సామాన్యులను హింసిస్తున్న నిందితులపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా క్రికెట్ ఆడుకునేందుకు వెళ్లిన ఓ యువకుడిపై దాడి చేసి మొబైల్ ఫోన్ తో పాటు నగదు లాక్కున్న ముగ్గురిని కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి కథనం ప్రకారం... కరీంనగర్ వావిలాలపల్లిలోని రామాలయం సమీపంలో ఉంటున్న పుతుపరంబిల్ రోహన్ (19) ఈ నెల 13వ తేదిన తీగలగుట్టపల్లి శివారు లోని బాక్స్ క్రికెట్ వద్ద కి క్రికెట్ ఆడేందుకు తన స్నేహితులతో కలిసి వెళ్లాడు. సమీపంలోని కిరాణం షాపు వద్ద నిలబడి ఉండగా కరీంనగర్ లోని దుర్గమ్మగడ్డకు చెందిన దావ దర్శన్ (27) (ప్రస్తుతం హైదరాబాద్ పేట్ బషీరాబాద్ లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు), కరీంనగర్ గాంధీనగర్ కు చెందిన కాసారపు రోహిత్ కుమార్ అలియాస్ రిషి (22)లు అక్కడికి వచ్చి తనను కొద్ది దూరం తీసుకెళ్లారు. అక్కడకు వెళ్లిన తరువాత రోహన్ ను చితకబాదుతూ డబ్బులు ఇవ్వాలని బెదిరించారు. తనవద్ద డబ్బులు లేవని చెప్పినా వినిపించుకోకుండా హింసిస్తూ మరికొంత దూరం తీసుకెళ్లి చంపుతామని బెదిరించారు. ఇంతలో అక్కడకు దర్శన్, రోహిత్ కుమార్ ల స్నేహితుడు గన్నేరువరం ప్రస్తుతం గణేష్ నగర్ లో నివసిస్తున్న కొనగాని మధు (25) కూడా చేరుకుని బెదిరించారు. అక్కడే ఉన్న బావిలోకి తోసి చంపేస్తామని హెచ్చరించారు. దీంతో భయపడిపోయిన రోహన్ తనవద్ద ఉన్న ఐఫోన్ వారికి అప్పగించాడు. రోహన్ ను నిందితులు వదిలేయగా స్థానిక ప్రియామిల్క్ షాప్ వద్దకు చేరుకున్న తర్వాత పడిపోయాడు. అంతలో అటుగా వచ్చిన ముగ్గురు నిందితులు అతన్ని కారులో ఎక్కించుకుని వావిలాలపల్లి రామాలయం వద్ద దింపి ఈ విషయం ఎవరికైనా చెప్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. దీంతో భయపడిపోయిన బాధితుడు మరునాడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. నిందితుల కోసం గాలిస్తుండగా శనివారం కరీంనగర్ బొమ్మకల్ బైపాస్ రోడ్డులోని సమీర్ దాబా వద్ద అరెస్ట్ చేశామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు. నిందితులపై కేసు నమోదయిన విషయం తెలుసుకుని పరార్ అయ్యే క్రమంలో అదుపులోకి తీసుకున్నామని వివరించారు. దావ దర్శన్ పై కరీంనగర్ ××× టౌన్ లో ఇప్పటికే మూడు కేసులు, రోహిత్ కుమార్ పై పోక్సో కేసు కరీంనగర్ టూటౌన్ లో, మధుపై 1 టౌన్ లో గంజాయి కేసు నమోదయ్యాయని బెయిల్ పై బయటకు వచ్చిన వీరు నేర ప్రవృత్తిని కొనసాగిస్తున్నారని తెలిపారు. నిందితులు ముగ్గురిని కరీంనగర్ కోర్టులో హాజరు పర్చామన్నారు. నిందితుల నుండి స్విఫ్ట్ డిజైర్ కారు, బాధితుని ఐ ఫోన్ తో పాటు మరో మూడు మొబైల్ ఫోన్లు, రూ. 5 వేల నగదు స్వాధీనం చేసుకున్నామని సీఐ నిరంజన్ రెడ్డి వివరించారు. మరియు ఎవరైనా ఇటువంటి బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడితే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకి పంపించి కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ ఏ . నిరంజన్ రెడ్డి హెచ్చరించారు, మరియు నిందితులను త్వరగా పట్టుకున్న పోలీస్ సిబ్బందిని సిఐ ఏ నిరంజన్ రెడ్డి అభినందించారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక.

### ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు.ఇరుగురాల భూమేశ్వర్.



**పెగడపల్లి, మే 16( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని వెంగాళాపేట గ్రామంలో భవన నిర్మాణం కార్మిక సంఘం నూతన కమిటీ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భువనేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం భువనేశ్వర్ మాట్లాడుతూ .కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని భూమేశ్వర్ విమర్శించారు. బ్రిటిష్ కాలం నాటిపోరాడి సాధించుకున్నటువంటి 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటిని 4 లేబర్ కోడ్ లుగా మార్చడం దురదృష్టకరమని అన్నారు. ఇది కార్మికులను మళ్లీ బానిసత్వంలోకి నెట్టడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తుందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం ఐక్యంగా ఉండి తిప్పికొట్టాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికులు కార్మిక సంక్షేమ చట్టం ద్వారా తమ హక్కులను పోరాడి సాధించుకోవాలన్నారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో భవనిర్మాణ కార్మిక సంఘం ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా : రాచర్ల నరేష్, ఉపాధ్యక్షులుగా : శ్రీరామ్ పోచయ్య, సుంకే ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా :శ్రీరామ్ నర్సయ్య, సంయుక్త కార్యదర్శిగా: రాచర్ల రాజయ్య, తోట గంగాధర్, కోశాధికారిగా: తోట జలంధర్, కార్యవర్గ సభ్యులుగా: సుంకేలక్ష్మీరాజం, రాచర్ల శ్రీను, కొత్తూరి నర్సయ్య, ఆత్మకూరి దేవయ్య,బాలే చంద్రయ్య,. నాంపెల్లి శ్రీను.,బొల్లి నర్సయ్య.,ఆత్మకూరి పెద్దోళ్ల నర్సయ్య,. ఆత్మకూరి ఎల్లయ్య, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవనిర్మాణ కార్మిక సంఘం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగారపు ప్రవీణ్, (ఎ.ఐ.టి.యు.సి )మండల అధ్యక్షులు రాచర్ల సురేష్. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆత్మకూరి రాజేష్... సందరగిరి గోపి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయం అందరిది




**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మే 16 చట్టం ప్రతినిధి :** ఆగిరిపల్లి శాఖా గ్రంథాలయం వేసవి శిక్షణ శిబిరం సందడి పుస్తక పఠనం, ఏక్ మినిట్ గేమ్ తో పిల్లల్లో మేధో వెలుగులు ఆగిరిపల్లి: వేసవి సెలవులు అంటే కేవలం ఆటలే కాదు, పుస్తకాలతో స్నేహం చేసి జీవిత పాఠాలు నేర్చుకునే అవకాశం కూడా అని ఆగిరిపల్లి శాఖా గ్రంథాలయం నిరూపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో 28-04-2026 నుండి 06-06-2026 వరకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో పిల్లలు ప్రతిరోజూ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ శిబిరంలో పిల్లలు కథల పుస్తకాలు, నీతి కథలు, విజ్ఞాన పుస్తకాలు చదువుతూ పఠనాభిరుచిని పెంచుకుంటున్నారు. ప్రతిరోజూ గ్రంథాలయానికి వచ్చి పుస్తకం చదవడం అలవాటు చేసుకుంటున్నారు. పఠనంతో పాటు ఏక్ మినిట్ గేమ్ వంటి బుద్ధి క్రీడలను కూడా పిల్లలకు నిర్వహిస్తున్నారు. ఈ గేమ్స్ పిల్లల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి, ఓపికను పెంచుతున్నాయి. గ్రంథాలయ సిబ్బంది ప్రతి పిల్లాడిని దగ్గరుండి ప్రోత్సహిస్తూ, పుస్తకాలతో స్నేహం చేయాలని సూచిస్తున్నారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని పిల్లల్లో పఠనాభిరుచి, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ శిబిరం ముఖ్య లక్ష్యమని గ్రంథాలయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలలో యువత సత్తా చాటాలి

- మహనీయుల స్ఫూర్తితో రాజకీయాలలోకి రావాలి
- బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 16 ,(చట్టం బ్యూరో) :** విద్యార్థులు ,యువత రాజకీయాలలో మహనీయుల స్ఫూర్తి తో రాజకీయాలలోకి రావాలని సామాజిక ఉద్యమ కారులు , బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సామాజిక సేవకులు, బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ గత 17 ఏళ్లుగా తను 2009 నుండి 2026 నేటి వరకు విద్యార్థి ,యువజన,సామాజిక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నానని మహనీయులైన అంబేద్కర్ ,నేతాజీ సుభాష్ చంద్రబోస్,వివేక నందా స్ఫూర్తి తో ముందుకు వెళుతున్నాని పేర్కొన్నారు.రాజకీయాలలో ఎన్నో ఒడిదొడుకులు వస్తాయని మన లక్ష్యం కోసం నిరంతరం పనిచేయాలని పేర్కొన్నారు. గత 17 ఏళ్లుగా ఎన్నో అవమానాలను తాను చూసాను, పోలీసు కేసులు ఎదుర్కొన్నాని అని ఎక్కడ బయటపడలేదు అని భవిష్యత్ లో కూడా ఎన్ని అవమానాలు ఎదురైన ప్రజా సమస్యల పరిష్కారం తన ధ్యేయం అని అన్నారు.ప్రతి ఒక్కరు విద్యార్థి,యువత భవిష్యత్ లో రాజకీయాలలోకి రావాలని పేర్కొన్నారు.భవిష్యత్ లో విద్యార్థులు,యువత రాజకీయాలలోకి రావాలని సామాజిక సేవా భావం పెంపొందించే విధంగా సెమినార్లు నిర్వహిస్తామని పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో యువతకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్,నాయకులు నవీన్ ,రాజు తడతరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేయాలి

- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
- ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల తనిఖీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా / మే 16 ,(చట్టం బ్యూరో) :** కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఆన్ లోడ్ చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన బస్తాలను వాహనాల ద్వారా మిల్లులకు, గోదాంలకు తరలించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.

శనివారం ముస్తాబాద్ మండలం అవునూర్, గూడెం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, బందనకల్ లోని రత్నవి రైస్ మిల్, నామాపూర్ లోని శ్రీ ధనలక్ష్మి రైస్ మిల్, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.

కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు, గోదాంలకు తరలించిన ధాన్యం హమాలీల సంఖ్యను పెంచుకుని అన్ లోడింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. వాహనాలు వేగంగా అన్ లోడ్ చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అవసరం మేరకు వాహనాలు సమకూర్చాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. తనిఖీలో తహసీల్దార్ ఫారూఖ్, రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం



**రాయికల్ మే 16 చట్టం :** మండలంలోని మైదాపూర్ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం శనివారం వ్యవసాయ శాస్త్రవేత్త వై. స్వాతి రాబోయే వానకాల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంటల మార్పిడి విధానాలు పాటించడం ద్వారానే నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు దిగుబడిని పెంచుకోవచ్చని అన్నారు. రసాయన ఎరువుల వినియోగని తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని తెలిపారు. వాన కాలంలో పంటలను రోగాలు పురుగుల నుంచి రక్షించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏఈఓ ముత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వ అందిస్తున్న పథకాలు సబ్సిడీ విత్తనాలు శిక్షణను రైతులు సద్వీగంగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి, ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్, పంచాయతీ సెక్రటరీ వేణు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# త్రాగునీటి సమస్య పరిష్కరించాలి, వడ్డీ ప్రభాకర్ రెడ్డి



**నార్పల, మే 16, (చట్టం) న్యూస్ :** నార్పల మండలం గుంజేపల్లి గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం గ్రామ రైతులు, ప్రజలు కలిసి చెరువు నిర్మాణానికి భూమి ఇవ్వడంతో పాటు ఆర్థిక సహకారం అందించి చెరువు నిర్మాణం విజయవంతంగా పూర్తి చేసుకున్నారు.. ఈ చెరువుకు హెచ్.ఎల్.సి కెనాల్ నుండి పైప్ లైన్ ద్వారా నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ నార్పల మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అదేవిధంగా మంత్రి గారు సానుకూలంగా స్పందించి ప్రత్యేక నిధులు వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కడపం దామోదర్ గారు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం విఫలం

### మాజీ మంత్రివర్యులు సాకే శైలజనాథ్

**నార్పల మే 16, (చట్టం) న్యూస్ :** నార్పల మండలం నడిమిదొడ్డి గ్రామ దళిత కాలనీలో నెలలుగా కొనసాగుతున్న త్రాగునీటి సమస్యపై సింగనమల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ స్పందించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసు కునేందుకు ఆయన కాలనీలో ప్రత్యక్షంగా పర్యటించి పరిస్థితిని పరిశీలించారు.

ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు,బండ్లపల్లి ఎంపీటీసీ గొల్లపల్లి శంకర్,బీసీ సెల్ కన్వీనర్ పట్నం పనీంద్ర, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్,చిగిచెర్ల రామయ్య తదితర నాయకులు ప్రజల సమస్యలను తెలుసు కున్నారు.నీటి సమస్యపై వెంటనే స్పందించిన మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ ఆర్డబ్ల్యూ ఏఈతో ఫోన్ ధ్వారా మాట్లాడి గ్రామంలో కొత్త బోరు ఏర్పాటు చేసి పైప్‌లైన్ ద్వారా తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే తక్షణ ఉపశమనం కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.దీంతో కాలనీ వాసులు తమ సమస్యపై నాయకులు స్పందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.


# భూ వివాదంలో ఇరు వర్గాల ఘర్షణ

### కర్రలు, కత్తులతో దాడులతో పలువురికి గాయాలు

వరంగల్,మే16 :వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్యతండా పరిధిలోని మర్రి తండాలో ఇరువర్గాల మధ్య ఘర్షణ కలకలం రేపింది. గ్రామానికి చెందిన రమావత్ గ్యాస్య, రమావత్ రేఖ్య మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న భూవివాదం నేపథ్యంలో శుక్రవారం రాత్రి కర్రలు, కత్తులతో దాడులు చేసుకున్నారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ ఘటనలో రమావత్ గ్యాస్య, రమావత్ రేఖ్యతో పాటు కిరణ్, రాజేందర్, నవీన్, జీవన్ సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘర్షణ గురించి సమాచారం అందుకున్న రాయపర్తి పోలీసులు ఘటనాస్థలికి చేరుకు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఘర్షణకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

## చట్టం సాహితీ లోకం 95814 19999

### బీ.పి వచ్చిందా తెచ్చుకున్నావా..!





చిన్న విషయాలకు
అనవసర విషయాలకు
అవసరం లేని సంఘటనలకు
ఆలోచించి చించి
బాధ పడి పడి
కోపం తెచ్చుకొని తెచ్చుకొని
ఆరాటం పెంచుకొని పెంచుకొని
నిస్సందేహంగా
తెచ్చుకుంటున్నావు బీ.పీ.
రక్తపోటుకు కారణం ఆందోళన
ఒత్తిడి
అధిక ఆవేశం.
కావాలి ఓపిక
పెంచుకోవాలి ప్రశాంతత
మరాల్సింది జనం కాదు మనం
సమాజం కాదు
మొదట మన జీవితం.
సమస్య వినాలి
నిదానంగా అర్థం చేసుకోవాలి.
విశ్లేషణ చెయ్యాలి
సమాధానం ఆలోచించాలి
పరిస్కారం కనుగొనాలి.
ఆరోగ్యమే మహాభాగ్యం
ఆందోళన చెందితే ఫలితం రాదు
బాధగా ఉంటే కష్టం తగ్గదు.
రక్తపోటు తగ్గించుకో ప్రశాంతతతో
మార్పును అందుకో ఓపికతో.

డా.యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు,
భద్రాద్రి కొత్తగూడెం.



## చట్టం సాహితీ లోకం 95814 19999

### విలువలు,వెలలేని భూషణాలు



విలువలు లేని బతుకు, వెలవెలబోవునండి.
విలువలకు మానవులు, విలువనీయాలండి.
విలువల వలన బాధ,తొలుత కలిగేనండి.
నిశ్చయముగ విలువలు,నీకు విలువ పెంచును.
అవలక్షణపు శోభ ఆరంభమేనోయి.
సద్గుణాల కాంతులు, సదా నీకు రక్షణ.
రామచంద్రుని కీర్తి, రంజిల్లుతున్నాది.
కాదనక మా మాట కాసింత వినవోయి!

సత్యమేవజయతే సత్య హరిశ్చంద్రుడు
పలికిన మాట. తనకు బతుకంత కష్టాలు.
పరీక్ష పెట్టె సురులు, ఫలవంతముగ నెగ్గె.
హరిశ్చంద్రుడి బతుకు ఆదర్శమీనాటికి.
వలువలెట్లున్ననూ, విలువలను పాటించు.
విలువలు తెచ్చు విలువ, విలువైనది జగతిన.
వలువలు మెరిపించును, బాహ్యముగ మాత్రమే.
కాదనక మా మాట, కాసింత వినవోయి!

అధర్మ మార్గమునన్, అత్యంత సుఖాలను
అనుభవించి యానక, అంతరించిపోతిరి.
కనరండి యికనైన కౌరవుల గాథలను.
పడతి ద్రౌపది యొక్క, వలువలను లాగారు.
సమరమున వారంత, చచ్చారు నీచముగ.
ధర్మమే తోడుండ, ధర్మజాదుల జయము.
వలువల కంటె కూడ, విలువైనవి విలువలు.
కాదనక మా మాట, కాసింత వినవోయి!

ఆడి తప్పని వాడు, యా హరిశ్చంద్రుండు
అష్ట కష్టాలు బడి, నిష్టను వీడలేదు.
రాజ్యమే పోయినన్ రాజనీతి వదలని,
ధర్మజుడు విజేతగ, ధరణిని యేలినాడు.
రంతి దేవుని కీర్తి, రంజిల్లెనిప్పటికి.
శిబి చక్రవర్తియున్, శిఖర సమానుడుగన్
చరితలో నిలిచాడు, జనులలో మిగిలాడు.
కాదనక మా మాట, కాసింత వినవోయి!

రచన: ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు, ఎన్టీఆర్ జిల్లా



## చట్టం సాహితీ లోకం 95814 19999

### ధర్మకర్మ న్యాయాధిపు కంజలి



ఛాయాసూర్యాత్మజా శరణయ్యా దయామయా
నాయీకష్టాల నూడ్చు జ్ఞానచక్షు వందనమయ

తలచినంత ధరనిత్తు వలిగినంత హరింతువు
వలీముఖ సర్వభక్ష కశ్యపాత్మజాత్మజా
కాలదంష్ట్ర యమాగ్రజా దుర్నిరీక్ష ఘోరరూప
స్థూలరోమ విశాలాక్ష దీర్ఘ శ్రుతి జటాధారి

నీలాంజన సమాభాస నిత్యతృప్త సంవర్తక
నీలోత్పలనిభ కృష్ణ నిత్యయోగ రతుడవయ
నీల మధూకా పౌరుషగాత్ర నిత్య తృప్తివి
నీల నిత్య క్షుధార్తువు నిర్మాంస దేహుండవు

మంచిచెడుపనులగని మాకిత్తువు తత్ఫలము
ఎంచ కర్మఫలదాతా న్యాయదేవతా శరణము
నించు సహనక్రమశిక్షణ నేర్పుదు ధర్మమార్గము
అంచితదయ స్థిరత విజయ మాదరణగౌరవము

నీలవర్ణ స్వరూపము నీలాంబర ధారణము
చలాచలము చంకురము హస్తమందు దండము
శూలమ్ము పరిఘాతము కరదోయిని న్యస్తము
నీలవసను న్యాయం నిష్పక్షపాత మతికఠోరం

పనికిదగ్గ ఫలితము కష్టపడే స్వభావమ్ము
శనివార ముపవాస మావనూనె తిలదానము
మననం శం శనైశ్చరాయోంనమః మంత్రము
కొననాయము శుభం రావిక్రింద దీపముంచుము

రచన:: శంకర్ జీ డబ్బీకార్
ఊరు::ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956

## చట్టం సాహితీ లోకం 95814 19999

### మౌనగీతికలు...!!




మాటకు అర్థం తెలియనప్పుడు
మాటకు విలువ ఈయనప్పుడు
మాటకు మాట పెరిగినప్పుడు
మనిషికి అవసరం మౌనగీతం!!

మాటపట్టింపులు వచ్చినప్పుడు
మాటలు కోటలు దాటినప్పుడు
మాటలు అగ్నిని రాల్చునప్పుడు
మనిషికి అవసరం మౌనగీతం!!

మనసు తెలిసి మసలేటప్పుడు
మాటలకందని భావాలున్నప్పుడు
మధుర అనుభూతి పొందేటప్పుడు
మనిషికి అవసరం మౌనగీతం!!

మనసు కన్నీరు కార్చేటప్పుడు
మనసు గాయాలు మానేటప్పుడు
మనసు రాగాలు పాడేటప్పుడు
మనిషికి అవసరం మౌనగీతం!!

మాటే మంత్రము కాలేనప్పుడు
మాయ మాటలే నడిచేటప్పుడు
మాటల అవసరం రాకున్నప్పుడు
మౌనగీతికలే మనకాధార వేదం!!

ఈ.వి.వి.ఎస్. వర ప్రసాద్‌లి
కవి, తెలుగు ఉపాధ్యాయుడు
తుని. (కాకినాడ జిల్లా)
కలం పేరు : వరశ్రీ


## చట్టం సాహితీ లోకం 95814 19999

### బమ్మెర పోతన



సాహితీ వనంలో వటవృక్షం బమ్మెర పోతన
తల్లిదండ్రులు లక్కమాంబ,కేసన
జన్మించెను వరంగల్ జిల్లా సమీపాన
వ్యాస విరచిత సంస్కృత భాగవతాన్ని పద్య కావ్యంగా రచించారు ఆయన
పండిత పామరులను ఇద్దరినీ మెప్పించే
సరళమైన శైలి వారి సొంతం
తన కావ్యాన్ని శ్రీరామునికి ఇచ్చారు అంకితం
గజేంద్ర మోక్షం,ప్రహ్లాద చరితం, రుక్మిణి కళ్యాణం,కృష్ణ లీలామృతం ఘట్టాలు
తెలుగువారికి బాగా సుపరిచితం
భోగినీ దండకం తెలుగులో మొదటి దండకం
శివుని పరాక్రమాన్ని అభివర్ణిస్తూ వ్రాశారు వీరభద్ర విజయం
అల వైకుంఠపురంబులో పద్యాన్ని ప్రారంభించగా భగవంతుడే పూర్తి చేశాడని ప్రచారం
పోతన కవిత్వంలో కలగలిసిన భక్తి, మాధుర్యం,తెలుగుతనం, పాండిత్యం
పోతన రచనలలో పొంగిపొర్లింది సారస్వత సత్కవిత్వం
పోతన భాగవతం తెలుగు సాహిత్యానికి మణి మాణిక్యం
పోతన కవిత్వం అయ్యింది విశ్వవ్యాప్తం
నిండుగా ఉంది సరస్వతీ కటాక్షం
అందుకే వీరు అయ్యారు తెలుగు లోకానికి ఆదర్శం
సూర్యచంద్రులు ఉన్నంత వరకు నిలిచి ఉంటుంది రచనామృతం
తెలుగు వారి గుండెల్లో గర్వించదగ్గ వ్యక్తిగా చిరస్మరణీయం

పేరు:- రవీంద్రబాబు అరవా
ఊరు:- హైదరాబాద్



## చట్టం సాహితీ లోకం 95814 19999

### ఏవి ఆనాటి వేసవి శెలవుల మాధుర్యం



వేసవి శెలవులు వస్తున్నాయంటే
విజయనగరం దాసన్న పేటలో
విశాలమైన నాలుగిళ్ళ లోగిలిలో
వాసు తాతయ్య ఇంటికి అమ్మతో కలసి
ఆరుగురు సంతానం వెళ్ళడం
విజయవాడలో రైల్వేలో పనిచేస్తున్న
నాన్న పొగబండి ఎక్కిస్తే కిటికీ సీట్ కోసం
పెద్దన్నయ్య, వరలక్ష్మి తో పోట్లాడితే
అమ్మ నాలుగు నడ్డిమీద చరచి కూర్చోబెట్టడం
గోదావరిలో పదిపైసలు బిళ్ళలు
అరుగురిచేత అమ్మ వేయించడం
స్టేషన్ నుంచి జట్కాబండి మీద
రాజుగారి కోటమీదుగా దాసన్న పేట వెళ్ళడం
అమ్మమ్మ విమలత్తచే మా అందరికి దిష్టి తీయించడం
ఆప్యాయంగా అందరిని తీసుకుని ముద్దాడడం
మామయ్య ఐదుగురు పిల్లలు మేము
పెరట్లో మామిడి కాయలు, సఫోట, పళ్ళు కోయడం
అమ్మమ్మ పులిహారలోకి పొత్తిలాగు వేసుకు
నన్ను కరివేపాకు కోయమనడం
కోతి కొమ్మచ్చెలు గవ్వలాటలు
మాతో రాత్రిపూట అమ్మమ్మ వైకుంఠ పాళి ఆడటం
పాము మింగితే కోపం ఎడ్వటం
నిచ్చెన ఎక్కితే సంతోషం పరమపద సోపానం చేరితే కలిగిన ఆనందం
అగ్రహరపు వీధిలో ఐదురోజుల పెళ్ళిళ్ళు
తాటాకు పందిరిలు
రాజ్యలక్ష్మి హాలులో చూసిన పరమానందయ్య శిష్యులకథ
రక్త సంబంధం సినిమాచూసి అమ్మమ్మ, అమ్మ, అత్తయ్య ఎడ్వటం
బొంకుల దిబ్బ దగ్గర సాయబు మాయాజాలం
అయ్యకొనేరు గట్టు దగ్గర ఆంజనేయస్వామిగుడి
మూడులాంతర్ల దగ్గర పైడిమాంబ దర్శనం
పదిపైసలకి పుల్ల ఐసుక్రీములు తినడం
సినిమా గాయని సుశీలత్తయ్య వచ్చిందని
అమ్మమ్మ వారి దగ్గర తీసుకెళితే ఆమె నమస్కరిస్తే
ఆశీర్వదించడం
ఎన్నో ఎన్నెన్నో బాల్యపు వేసవి శెలవుల మాధుర్యం
నేడో మూడేండ్ల వాడినుంచి పండు ముదుసలి వరకు చరవాణితో కాలక్షేపం
ఎవరికి వారే యమునా తీరే
అసలు బాల్యమా నీవెక్కడ

కవి మిత్ర, సాహిత్య రత్న
ఆచార్య అయ్యల సోమయాజుల ప్రసాద్
(పుష్యమి)
విశాఖ పట్నం

.........................

## చట్టం సాహితీ లోకం 95814 19999

### ఎండలు బాబోయ్...మండే ఎండలు..!



ధగధగమని నగలు
మెరిస్తే...మురిసిపోతా...
భగభగమని ఎండలు
మండితే...గజగజ వణికిపోతా॥

చిరునవ్వుల సూర్యోదయం...
సువర్ణ దీపమై వెలిగితే...
సాయంత్రపు సంధ్య సంగీతమై...
స్వప్నాల రాగం వినిపిస్తే మురిసిపోతా॥

మధ్యాహ్నం మండే మార్తాండుడు...
మృత్యువు మృదంగం మ్రోగిస్తూ
మంటల మేఘాల్లో నృత్యం చేస్తూ
ప్రకృతిని కరాళ రూపకంగా
కదిలిస్తే...వణికిపోతా॥

వేడివేడి వడగళ్ల వర్షం...
భూమి ఒడిలో అగ్ని బిందువులై కురిస్తే..
గాలి గుండెల్లో...అగ్ని గర్జనలు వినిపిస్తే..
ప్రాణం క్షణమాగి ఉక్కిరిబిక్కిరైపోతా॥

అదిగో ప్రకృతి ఆర్తనాదం...
ఇదిగో మానవునికి గుణపాఠం
మనిషి స్వార్థం పెరిగితే...
పర్యావరణం పచ్చని శవమవుతుందని
ధనదాహం పెరిగితే...
ప్రకృతి దేవాలయం శిథిలమవుతుందని॥

వినోదం విలాసం
పేర హరితవనాలను వధిస్తే...
వాతావరణం వికృతరూపం దాల్చునని..
పంచభూతాలు విలవిలలాడిపోవునని...
భూమాత కన్నీటి సంద్రంగా మారునని..॥

ఓ మనిషీ అదిగో
ధరణి దుఃఖిస్తోంది... చూడు!
కాలం పాఠం చెబుతోంది... విను!
చెట్టను పెంచితే... చల్లని నీడకు జన్మని...
నీటి చుక్కను కాపాడితే...
నేలతల్లి సస్యశ్యామల గీతం పాడునని..!

పచ్చదనాన్ని పంచితే...
ఆకలి అగ్ని ఆరిపోతుందని...
ఆక్సిజన్ ఒడిలో...
ప్రతిజీవి ఊపిరి పీల్చుకుంటుందని...!

నవ్వుతూ పచ్చదనాన్ని
నరికిన మనిషికి...పతనం నిశ్చయమని
హరిత వనాలను సృష్టించిన నాడు...
ఈ భూమి ఒక స్వర్గసీమ ఔతుందని...!

అందుకే ప్రకృతి అంటే ఆరో ప్రాణమని
చల్లని నీడకోసం మొక్కలను నాటాలని
పర్యావరణ పరిరక్షణే తక్షణ కర్తవ్యమని
పంచభూతాల సాక్షిగా నేడు ప్రతిజ్ఞ చేద్దాం.

రచన
కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్



## చట్టం సాహితీ లోకం 95814 19999

### ఆదిదేవా నమస్కారం



ఆదిదేవా నమస్కారం
దినకరా నీకు వందనం
శుభకరా సూర్యదేవా
ప్రత్యక్ష దైవం నీవేనయా

ఆదిత్యుడవు నీవే దేవా
రవితేజుడవు నీవయ్యా
ఆర్కుడవు నీవేనయ్యా
బాస్కరుడవు నీవయ్యా

ప్రభాకరుడా ప్రణతులివే
ఆదితస్యా నమస్కారం
ప్రసీదా మమ బాస్కరా
ప్రాణులను రక్షించు దేవా

తరువులకు నీవే రక్షణ
కిరణజన్య సంయోగ క్రియ
నీ వలననే జరుగుతుంది
నీవే వృక్షాలకు ఆధారము

నీటి చక్రం నీ వలననే
తిరుగుతూ ఉంటుంది
వర్షములు నీ వల్లనే
పడుతూ ఉంటాయి

జీవకోటికి జీవాధారము
ప్రాణులకు నీ ఎండ అవసరం
సకల లోకాల సంరక్షకుడవు
ప్రార్థింతు నిన్ను అనుదినము

అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు

## చట్టం సాహితీ లోకం 95814 19999

### నృత్యం (నాట్య కళ)




మువ్వల సవ్వడితో మురిసిపోయే ముగ్ధ మనోహర నాట్యమిది.
పాదాల కదలికలో పరవశించే ప్రకృతి పులకింతల నర్తనమిది.
ముద్రల మాటున దాగివున్న మూగ భావాల అద్భుత కావ్యమిది.
కనురెప్పల అభినయంతో కదిలించే సరికొత్త రసమయ కావ్యమిది.

తాళం, లయల కలయికలో తన్మయత్వం పొందే తపస్సు.
ఆంగిక, వాచిక, అభినయాల సమ్మేళనమే ఈ నాట్య తపస్సు.
శివుని తాండవ రూపంలో కనిపించే రౌద్ర రస కిరణం.
పార్వతి లాస్య భంగిమలో విరిసే శాంతి సుధా కిరణం.

తెలుగు నేల కూచిపూడి నడకలో మెరిసే మెరుపులు.
భారతీయ సంస్కృతికి ప్రతిబింబాలుగా నిలిచే ఈ కళా రూపాలు.
శిల్పాలు సైతం ప్రాణం పోసుకుని ఆడే అపురూప నృత్యం.
చరిత్ర పుటలలో చిరస్థాయిగా నిలిచిన మన ప్రాచీన నృత్యం.

అలసట ఎరుగని సాధనతో సాగే జీవన గమనం.
సాహితీ పరిమళాలు అద్దుకున్న అందమైన భావ చిత్రణం నృత్యం.
ప్రతి ముద్ర వెనుకన ఒక పురాణ కథా సారాంశం నాట్యం.
మనిషిని దైవత్వానికి చేర్చే ఈ అపురూప కళా ప్రయాణం...

మట్టి నుండి వినీల గగనానికి ఎగిరే భావ ప్రవాహం...
వారసత్వ సంపదగా మనకు అందిన ఒక అమూల్య వరం.
విశ్వ వేదికపై వెలిగే మన జాతి గౌరవ చిహ్నం.
తరతరాలకు స్ఫూర్తినిచ్చే నిత్య నూతన నాట్య కళా వైభవం!

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో,
షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా



# పెద్ది ట్రైలర్..జస్ట్ వావ్ అంటూ చిరు లీక్స్

### ముందే ట్రైలర్ చూసి ..బృందాన్ని ప్రశంసించిన చిరంజీవి




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'పై అభిమానుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం మే 18న విడుదల కాబోతున్న ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి ముందే వీక్షించారు. ట్రైలర్ చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ట్రైలర్ గురించి చిరంజీవి ట్వీట్ చేస్తూ.. ఇప్పుడే పెద్ది ట్రైలర్ చూశాను, జస్ట్ వావ్ అంతే! 3 నిమిషాల పాటు సాగిన ఈ ట్రైలర్ ప్యూర్ పవర్ ప్యాక్డ్‌గా ఉంది. చరణ్, బుచ్చిబాబు, రెహమాన్.. ఇలా ఒక్కొక్కరు తమ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరూ కలిసి బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించేశారు. ఈ సినిమా గురించి మనం ఎంత ఊహించుకున్నా, ఈ ట్రైలర్ దాన్ని మించి ఉంటుంది. ఇందులో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్నెస్ అన్నీ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయి అని చిరు కొనియాడారు. ఎప్పటికప్పుడు తన సినిమాలకు లేదా చరణ్ సినిమాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను లీక్ చేస్తూ అభిమానులను అలరించే చిరంజీవి, ఈసారి కూడా తన అలవాటును రిపీట్ చేశారు. 'చాలా రోజులయ్యింది మీకు 'చిరు లీక్స్' ఇచ్చి' అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూ, పెద్ది ట్రైలర్‌లోని ఒక పవర్‌ఫుల్ డైలాగ్‌ను ఆయన లీక్ చేశారు. 'మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు? నేను పోరాడాను సారు.. అంటూ ట్రైలర్‌లోని ఈ డైలాగ్ ఎంతో అద్భుతంగా ఉందంటూ మెగాస్టార్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే దర్శకుడు బుచ్చిబాబుకు క్షమాపణలు చెబుతూ.. 'సారీ బుచ్చిబాబు.. ట్రైలర్ చూశాక కంట్రోల్ తప్పి లీక్ చేయాల్సి వచ్చింది' అంటూ చిరంజీవి చమత్కరించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ట్రైలర్ మే 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగాస్టార్ స్వయంగా ఇచ్చిన ఈ రివ్యూతో మెగా అభిమానుల్లో, సినీ ప్రేక్షకుల్లో 'పెద్ది' ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.

# పెద్ది షూటింగ్‌లో ఉండలేకపోయిన చిరంజీవి

### ఆసక్తికర విషయాలు పంచుకున్న బుచ్చిబాబు సానా

'పెద్ది' సినిమా కోసం రామ్‌చరణ్ ఎంతో కష్టపడ్డారని దర్శకుడు బుచ్చిబాబు చెప్పారు. ఆయన దర్శకత్వంలో చరణ్ హీరోగా తెరకెక్కిన సినిమా 'పెద్ది'. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో దర్శకుడు కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రామ్ చరణ్‌కు కథ చెప్పగానే ఓకే అన్నారు. ఆ తర్వాత ఒకసారి ఇంటికి వెళ్లినప్పుడు చిరంజీవి తనకు కూడా కథ చెప్పమని అడిగారు. ఆయనకు కథ చెప్పడం గొప్ప అనుభవం. చాలా ఆసక్తిగా వింటారు. పాత్రల్లో లీనమైపోతారు. 'పెద్ది' సెట్స్‌కు కూడా వచ్చారు. చరణ్ పడుతున్న కష్టాన్ని చూసి గంటన్నర కంటే ఎక్కువసేపు ఉండలేకపోయారు. ఆయన వచ్చినప్పుడు కుస్తీ పోటీ సీన్ షూటింగ్ జరుగుతోంది. ఎండలో అలా రామ్‌చరణ్ కష్టపడడం చూడలేక అక్కడినుంచి వెళ్లిపోయారు. 'తండ్రి ఎంత కష్టమైనా పడతాడు కానీ, కొడుకు కష్టాన్ని మాత్రం చూడలేడు కదా..' అనిపించింది. మనం ఎంత కష్టపడితే దానికి తగిన ఫలితం వస్తుంది అని చిరంజీవి చెప్పారు. మీ శ్రమకు తగిన ఫలితాన్ని ఆడియన్స్ ఇస్తారని ప్రోత్సహించారు' అని తెలిపారు. పెద్ది'లో పాటలు కూడా హైలైట్‌గా నిలుస్తాయి. ఏఆర్ రెహమాన్‌తో వర్క్ చేయడం గొప్ప అనుభూతి. ఆయన ఎవరికీ తన నంబర్ ఇవ్వరట. నేను కలిసి కథ చెప్పిన మొదటిసారే నంబర్ ఇచ్చారు. అప్పటి నుంచి ఎప్పుడు కావాలంటే అప్పుడు అందుబాటులోనే ఉన్నారు. ఇందులో స్పెషల్ సాంగ్ అదిరిపోతుంది. ఆ ఆడియో బ్లాస్ట్ అయిపోతుంది. గొప్ప వ్యక్తి. 1000 సార్లు ఆయన ట్యూన్స్‌ను రిజెక్ట్ చేసినా మరొకటి చేద్దాం అనే మనస్తత్వం. చికిరి పాటకు నన్ను పక్కన




కూర్చోబెట్టి ట్యూన్ అందించారు. పాజిటివ్‌గా ఉంటారు అని బుచ్చిబాబు చెప్పారు. జాన్వీకపూర్ కూడా చాలా నిబద్ధతతో వర్క్ చేశారని ఒక్క రోజు కూడా ఇబ్బంది పెట్టలేదని తెలిపారు.






# రవితో రిలేషన్స్ వదులుకుంటున్నా

### ట్రోల్స్ భరించలేక.. చెన్నై వదిలి వెళుతున్నా గాయని కెనీషా సుదీర్ఘ పోస్ట్

తమిళ నటుడు జయం రవి (రవి మోహన్)తో రిలేషన్‌లో ఉన్నట్లు వస్తోన్న వార్తలపై కెనీషా స్పందించారు. రవితో తన రిలేషన్‌కు ముగింపు పలికినట్లు పరోక్షంగా చెప్పారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఈ వార్తలతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని చెప్పిన ఆమె.. చెన్నై వదిలి వెళ్లిపోతున్నట్లు తెలిపారు. తనకెంతో ఇష్టమైన సంగీతాన్ని కూడా వదులుకుంటున్నట్లు చెప్పారు. ఇన్‌స్టా ఖాతాను డిలీట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే నేను ఎన్నోసార్లు చెప్పాల్సిన దానికంటే ఎక్కువే చెప్పాను. ఈ కథలోకి నేను ఎంతో ప్రేమతో అడుగుపెట్టాను. కానీ ఇప్పుడు నిశ్శబ్దంతో వెనుదిరుగుతున్నాను. కొన్నిసార్లు ప్రపంచం మొత్తం అహంకారాలు, అవాస్తవ కథనాలతో నిండిపోతుంది. అక్కడ మంచితనానికి చోటు కూడా ఉండదు. అలాంటి పరిస్థితుల్లో ప్రేమ కూడా భారంగా మారుతుంది. ఒక మనిషిని రక్షించే ప్రయత్నంలో నేను చాలా కోల్పోయాను. కానీ నాకు ఇప్పుడు ఒక విషయం





స్పష్టంగా అర్థమైంది. ప్రదర్శనలకే ప్రాధాన్యమిచ్చే ఈ లోకంలో మంచితనానికి విలువ లేదని అన్నారు. అతడు ఇక పూర్తిగా మీవాడే'. దీనిపై ఇక ఎలాంటి వివరణలు ఇవ్వను. ఇకపై నేను యుద్ధాలు చేయలేను. పోరాడనూ లేను. మంచి వ్యక్తులకు జీవించడానికి ఒక అవకాశం ఇవ్వాలని అనుకోవడం, వారికి అండగా నిలబడాలని ముందుకురావడం నా అమాయకత్వం. కానీ ఈ ప్రపంచం కేవలం అబద్ధాల కోరులు, మాయగాళ్లతో నిండిపోయింది. నేను అతడిని పూర్తిగా వదులుకుంటున్నాను. అలాగే, ఇప్పటివరకూ తీసుకున్న బాధ్యతలన్నింటి నుంచి వైదొలుగుతున్నా. ఈలోకంలో త్యాగాలు చేసిన జీవితంలోని నిజాల కంటే.. భావోద్వేగాలతో అల్లిన కథలనే జనం నమ్ముతారు. మొత్తానికి మీరు కోరుకున్నదే జరిగిందని అంటూ నేను ఓడిపోయాను. చెన్నై వదిలి వెళ్లిపోతున్నాను. నా సంగీతాన్ని, నా థెరపీని, నా జీవితానికి సంబంధించిన ప్రతిదాన్ని వదిలేస్తున్నాను. తన భార్య ఆర్తి నుంచి విడిపోతున్నట్లు రవిమోహన్ 2024లో ప్రకటించారు. ఆ క్రమంలోనే.. గాయని కెనీషాతో రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ రూమర్స్ వచ్చాయి.

# అగ్రతారల మూవీకి త్రిష దూరం

### కమల్, రజనీ సినిమాను తిరస్కరించినట్లు వార్తలు

వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు నటి త్రిష. ఇప్పుడు ఆమెకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అగ్ర కథానాయకులు కమల్ హసన్ – రజనీకాంత్ కలిసి నటిస్తోన్న చిత్రంలో ఆమెను ఎంపిక చేసినట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం కోసం ఆమె భారీగా పారితోషికం తీసుకోనున్నట్లు కూడా ఎన్నో వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే, తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం త్రిష సినిమాల ఎంపికల్లోనూ ఎన్నో విషయాలు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగానే ఈ సినిమా కోసం ఏకంగా రూ.12 కోట్లు ఆఫర్ చేసినప్పటికీ ఇందులో నటించేందుకు ఆమె సుముఖత




చూపించడం లేదని ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. కమల్ హాసన్ – రజనీకాంత్ 46 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. వీరి స్థాయికి తగినట్లే అగ్రకథానాయికను ఎంపిక చేయాలని టీమ్ త్రిషను తీసుకోనుందని గతంలో వార్తలు వచ్చాయి. భారీ పారితోషికం ఆఫర్ చేసినప్పటికీ ఆమె దీన్ని రిజెక్ట్ చేయడం వెనక బలమైన కారణం ఉందని టాక్. ఈ సినిమాను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ నిర్మాణసంస్థ తెరకెక్కించడంతో ఆమె తిరస్కరించినట్లు ఆంగ్ల మీడియా పేర్కొంది. అసలు త్రిష ఈ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారా లేదా అనే దానిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇక తాజాగా 'వీరభద్రుడు'లో లాయర్ ప్రీతిగా మెప్పించారు త్రిష. ప్రస్తుతం చిరంజీవికి జోడీగా 'విశ్వంభర'లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా రూపొందుతోంది.

# విడాకులు వచ్చే వరకు నటించను

### తనపై ట్రోల్స్ రావడంపై కన్నీటి పర్యంత అయిన జయం రవి

తాను ఎన్నో రోజులుగా సహనంతో ఉంటున్నానని.. వ్యక్తిగత విషయాల ఎక్కడా మాట్లాడలేదని నటుడు జయం రవి అన్నారు. ఇప్పుడు మాట్లాడాల్సిన సమయం వచ్చిందన్నారు. తాజా పరిణామాలపై ఆయన మీడియా ముందు మాట్లాడుతూ...తన పిల్లలకు కూడా తనని దూరం చేశారని కన్నీరు పెట్టుకున్నారు. ఇంతకాలం నా వ్యక్తిగత జీవితాన్ని మీతో పంచుకోనందుకు క్షమించండి. విడాకులు వచ్చే వరకూ నా సినిమాలు ఏవీ విడుదల కావు. అప్పటి వరకూ నేను కూడా నటించలేను. నాకు జరిగిన అవమానాలు ఇక భరించడం నా వల్ల కాదు. నన్ను ఇబ్బంది పెట్టాలని చూసేవారు ఆపేవరకూ నేను నటించలేను. ఆఫీసులోనే ఉంటాను. రండి.. ఎంతగా ఇబ్బందిపెడతారో పెట్టండి. ఇకపై నేను మౌనంగా ఉండాలని అనుకోవడం లేదు



అంటూ ఎమోషన్ అయ్యారు. నాకు విడాకులు వస్తాయా.. రావా అనేది పక్కన పెడితే నాపై జరుగుతోన్న ట్రోలింగ్ నన్ను బాధిస్తోంది. నా కెరీర్‌లో 95 శాతం చిత్రాలు హిట్. ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చా. మహిళల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశా. అలాంటి నాపై ఎన్ని నిందలు వేస్తున్నారు. నా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలని నేను లక్షలు పెట్టివాళ్లను చదివించాను. వాళ్లపై నాకున్న ప్రేమ గురించి ఎవరికీ ఏమీ తెలియదు. నాకు ప్రేమలేదని రాసేస్తున్నారు. అవి ఎంత బాధిస్తోయో మీకేం తెలుసు అని బాధపడ్డారు. కేవలం ట్రోలింగ్ కారణంగానే తన స్నేహితురాలు కెనీషాను కోల్పోయానని అన్నారు. ఆమె ఎన్నో వేధింపులు ఎదుర్కొందన్నారు. ఇక తన వ్యక్తిగత జీవితంలో అడ్డంకులు అన్నీ తొలగిపోయిన తర్వాత కచ్చితంగా నటిస్తానని రవిమోహన్ చెప్పారు.

# క్రమశిక్షణ కలిగిన నటుడు విజయ్: మాళవిక



కోలీవుడ్ అగ్ర కథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్‌పై నటి మాళవిక మోహనన్ ప్రశంసలు కురిపించారు. విజయ్‌తో కలిసి మాస్టర్ సినిమాలో నటించిన ఆమె ఆయనతో తనకున్న స్నేహం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ షూటింగ్‌లోనే విజయ్‌ను తొలిసారి కలిసినట్లు చెప్పారు. మాస్టర్' సినిమా మొదటిరోజు షూటింగ్‌లోనే చాలా కష్టమైన సీన్ చేయాల్సి వచ్చింది. నా డైలాగ్స్ మీదే దృష్టిపెట్టాను. ఆయన మాత్రం ఎలాంటి కష్టమైన సీన్‌లో నటించాల్సి వచ్చినా చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రతి విషయాన్ని గమనిస్తూ పూర్తిగా పని పైనే ఫోకస్ చేస్తారు. చాలా సరదాగా ఉంటారు. ఎప్పుడు అవసరం వచ్చినా ఫోన్ చేయగలిగే స్వేచ్ఛ ఇచ్చారు. అంత పెద్ద స్టార్ అయినప్పటికీ అలా అందుబాటులో ఉండడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. విజయ్ క్రమశిక్షణ తనపై ప్రభావం చూపిందని ఆమె అన్నారు. 'మోహన్‌లాల్, రజనీకాంత్, విజయ్ లాంటి సీనియర్ నటుల సినిమాల్లో పనిచేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఉదయం 7 గంటలకు కాల్‌షీట్ ఉంటే 6:55కే సెట్స్‌లో ఉంటారు. అలాంటి వారి వల్ల నిర్మాతలకు డబ్బు వృథా కాదు అని తెలిపారు. 'మాస్టర్' సినిమాలో విజయ్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని సరదాగా ఇప్పటికీ ఆయనతో చెబుతుంటానని మాళవిక నవ్వుతూ చెప్పారు.

# అనుపమ మరీచిక ట్రైలర్ విడుదల




టాలీవుడ్ యంగ్ హీరో విరాజ్ అశ్విన్, స్టార్ హీరోయిన్లు రెజీనా కాసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మరీచిక'. సతీష్ కాసెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా చిలకా ప్రొడక్షన్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘన చిలకా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సస్పెన్స్, లవ్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'మ్యూజికల్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మే 29న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.






# చెన్నై ప్లేఆఫ్స్ ఆశలకు గట్టి దెబ్బ!

ఐపీఎల్ 2026 సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ప్లేఆఫ్స్ ఆశలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవారం లక్నో వేదికగా జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలోని సీఎస్కే జట్టు లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో 7 వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ ఓటమితో చెన్నై పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం చెన్నై ఖాతాలో 12 పాయింట్లు ఉన్నాయి. రాజస్థాన్ రాయల్స్ కూడా సమాన పాయింట్లతో ఉన్నప్పటికీ, నెట్ రన్ రేట్ తక్కువగా ఉండటం వల్ల చెన్నై ఒక స్థానాన్ని కోల్పోవాల్సి వచ్చింది. లక్నో చేతిలో ఊహించని రీతిలో ఓడిపోవడం చెన్నై ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఈ ఓటమి తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ ముందున్న సమీకరణాలు చాలా కష్టంగా మారాయి. సీఎస్కే ఇంకా రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ రెండు మ్యాచ్‌లలో వారు సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ జట్లతో తలపడనున్నారు. ఒకవేళ చెన్నై ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధిస్తే 14 మ్యాచ్‌లకు గానూ 16 పాయింట్లు సాధిస్తుంది. టాప్ 4 లో నిలిచి ప్లేఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకోవడానికి 16 పాయింట్లు సాధారణంగా సరిపోతాయి. అయితే ప్రస్తుతం టోర్నీలో ఐదు జట్లకు 16 లేదా అంతకంటే ఎక్కువ పాయింట్లు సాధించే అవకాశం ఉండటం వల్ల చెన్నైకి తీవ్రమైన పోటీ ఎదురవుతుంది. ఒకవేళ రాబోయే రెండు మ్యాచ్‌ల్లో ఒక్కటి మాత్రమే గెలిస్తే చెన్నై 14 పాయింట్లతోనే ఆగిపోతుంది. ఆ పరిస్థితిలో ప్లేఆఫ్స్ చేరడం దాదాపు అసాధ్యం అవుతుంది. అప్పుడు మిగిలిన జట్ల మ్యాచ్ ఫలితాలు, నెట్ రన్ రేట్ పైనే పూర్తిగా ఆధారపడాల్సి ఉంటుంది. ఈ ఘోర పరాజయంపై చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మ్యాచ్ అనంతరం స్పందించాడు. "ప్రస్తుతం మా ముందున్న మొదటి ఛాలెంజ్ చెన్నై చేరుకోవడం, ఎందుకంటే ఇది చాలా లాంగ్ ఫ్లైట్. ఆ తర్వాత మేము హోమ్ గ్రౌండ్ లో ప్రాక్టీస్ చేసి, ఏయే విభాగాల్లో ఇంప్రూవ్ అవ్వాలో వాటిపై ఫోకస్ పెడతాము. చెన్నై పిచ్ కండిషన్స్ కు త్వరగా అలవాటు పడటం ముఖ్యం. మా ముందున్న లెక్కలు చాలా సింపుల్. ఇకపై మేము ఆడే ప్రతి మ్యాచ్‌ను ఖచ్చితంగా గెలవాలి. ఇందులో ఎలాంటి కన్ఫ్యూజన్ లేదు, అంతా చాలా స్పష్టంగా ఉంది. ఆందోళన చెందాల్సిన పని లేదు, మాకు ఒక మంచి రోజు కలిసి వస్తే చాలు. ఎవరైతే ఫామ్ లో ఉంటారో వారు మ్యాచ్‌ను గెలిపించేలా ఆడాలి. రాబోయే మ్యాచ్‌ల్లో ఖచ్చితంగా పుంజుకుంటామనే నమ్మకం ఉంది" అని రుతురాజ్ ధీమా వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. చెన్నై బ్యాటర్ కార్తీక్ శర్మ అదిరిపోయే హాఫ్ సెంచరీతో రాణించి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. లక్నో బౌలర్ ఆకాష్ సింగ్ తన పాత జట్టుపై అద్భుతంగా బౌలింగ్ చేసి 3 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత 188 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్లు చెన్నై బౌలర్లపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా మిషెల్ మార్ష్ కేవలం 38 బంతుల్లోనే 90 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. అతడికి తోడుగా జోష్ ఇంగ్లిస్ 36 పరుగులతో రాణించడంతో లక్నో మరో మూడు ఓవర్లు మిగిలి ఉండగానే టార్గెట్ ఛేజ్ చేసింది. నిజానికి లక్నో ఈ మ్యాచ్‌కు ముందే ప్లేఆఫ్స్ రేసు నుండి అధికారికంగా ఎలిమినేట్ అయిపోయింది, కానీ చెన్నైని ఓడించి వారి అవకాశాలను దెబ్బతీసింది.

...

# మిచెల్ మార్ష్ విధ్వంసం

చెన్నై సూపర్ కింగ్స్? జోరుకు బ్రేక్ పడింది. హ్యాట్రిక్ విజయాలతో జోష్?మీదున్న ఆ జట్టుకు లఖ్?నవూ సూపర్ జెయింట్స్ తాజాగా షాకిచ్చింది. గత మ్యాచ్ ఓటమికి ప్రతీకారం తీర్చుకుంటూ, చెన్నై నిర్దేశించిన 188 పరుగుల టార్గెట్?ను లఖ్?నవూ 16.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఈజీగా ఛేదించేసింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ (90 పరుగులు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. నికోలస్ పూరన్ (32) చెన్నై బౌలర్లలో ముకేశ్ చౌదరి, స్పెన్సర్ జాన్సన్ చెరో వికెట్ దక్కించుకున్నారు. తొలుత చెన్నై ఇన్నింగ్స్ పడుతూ లేస్తూ సాగింది. 20 ఓవర్లలో సీఎస్కే 5 వికెట్లకు 187 పరుగులు చేసింది. కార్తిక్ శర్మ (71 పరుగులు, 42 బంతుల్లో) సూపర్ హాఫ్ సెంచరీకి తోడు చివర్లో డివాల్డ్ బ్రెవిస్ (25 పరుగులు), శివమ్ దూబే (32 పరుగులు) మెరుపులు తోడయ్యాయి. దీంతో ఆ జట్టు స్కోర్ 180ం నమోదైంది. సంజు శాంసన్ (20), రుతురాజ్ (13), ఉర్విల్ పటేల్ (6) విఫలమయ్యారు. లఖ్?నవూ బౌలర్లలో మహారాజ్ సింగ్ 3, మహ్మద్ షమీ, షహబాజ్ అహ్మద్ చెరో 1 వికెట్ పడగొట్టారు. ఈ సీజన్?లో ఇప్పటికే ప్లేఆఫ్స్? రేసు నుంచి అధికారికంగా దూరమైన జట్లు ముంబయి ఇండియన్స్, లఖ్?నవూ సూపర్ జెయింట్స్. అయితే నిన్న ప్లేఆఫ్స్? రేసులో ముందుకెళ్లే అవకాశం ఉన్న పంజాబ్ జట్టును? ముంబయి మట్టికరిపించి ఆ జట్టు అవకాశాలను కొంతవరకు దెబ్బతీసింది. ఇప్పుడు తాజా మ్యాచ్?లో చెన్నైని చిత్తు చేసిన లఖ్?నవూ ఆ టీమ్ ఛాన్స్?లను కూడా సంక్లిష్టం చేసింది. ప్రస్తుతం 12 మ్యాచ్?ల్లో ఆరు విజయాలతో 12 పాయింట్లతో సీఎస్కే ఆరో స్థానానికి పడిపోయింది. దీంతో ప్లేఆఫ్స్?కు చేరాలంటే మిగిలిన రెండు మ్యాచ్?ల్లోనూ నెగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. చెన్నై తమ తదుపరి మ్యాచ్?లు సన్?రైజర్స్, గుజరాత్?తో ఆడాల్సి ఉంది. అయితే సన్?రైజర్స్, గుజరాత్? కూడా ప్లే ఆఫ్స్? రేసులో ఉండడంతో ఈ మ్యాచ్?లు రసవత్తరంగా ఉండే ఛాన్స్ ఉంది. ఐపీఎల్ హిస్టరీలో లఖ్?నవూ సూపర్ జెయింట్స్ సక్సెస్?ఫుల్?గా ఛేజ్ చేసిన టాప్ 5 భారీ టార్గెట్ ఇదే. అయితే ఈ లిస్ట్?లో టాప్ 5లో మూడు చెన్నై పైనే సాధించింది. ఆ జట్టు ఐపీఎల్?లో ఛేదించిన



అతిపెద్ద స్కోర్ 213. 2023 ఎడిషన్?లో ఆర్సీబీపై ఈ ఫీట్ నమోదైంది. ఈ మ్యాచ్?లో చెన్నై బౌలర్ అన్షుల్ కంబోజ్ 2.4 ఓవర్లలోనే వికెట్ లేకుండా 63 పరుగులు ఇచ్చాడు. చెన్నై తరపున ఐపీఎల్?లో అత్యధిక పరుగులు ఇచ్చిన లిస్ట్?లో రెండో స్థానంలో అన్షుల్ నిలిచాడు.

# అన్షుల్ కాంబోజ్ చెత్త రికార్డు



ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ యువ పేసర్ అన్షుల్ కాంబోజ్ అత్యంత ఘోరమైన ప్రదర్శనతో వార్తల్లో నిలిచాడు. లక్నోలో లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఆయన బౌలింగ్ పూర్తిగా లయ తప్పింది. ఈ మ్యాచ్‌లో చెన్నై 7 వికెట్ల తేడాతో ఓడిపోగా, కాంబోజ్ కేవలం 2.4 ఓవర్లు మాత్రమే వేసి ఏకంగా 63 పరుగులు సమర్పించుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే ఒక సీఎస్కే బౌలర్ ఇచ్చిన అత్యధిక పరుగుల జాబితాలో ఇది రెండో స్థానంలో నిలిచింది. కట్టుదిట్టంగా బౌలింగ్ చేయాల్సిన చోట భారీగా పరుగులు ఇవ్వడం జట్టు ఓటమిని శాసించింది. ఈ చేదు రికార్డు కాంబోజ్ కెరీర్‌లో ఒక మాయని మచ్చగా మిగిలిపోనుంది. చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్ల లిస్టు చూస్తే, 2025లో ఆర్సీబీపై ఖలీల్ అహ్మద్ 3 ఓవర్లలో 65 పరుగులు ఇచ్చి మొదటి స్థానంలో ఉన్నాడు. ఇప్పుడు అన్షుల్ కాంబోజ్ 2.4 ఓవర్లలో 63 పరుగులు ఇచ్చి రెండో స్థానానికి చేరాడు. ఆ తర్వాత స్థానాల్లో లుంగీ ఎన్గిడి (2021లో ముంబైపై 4 ఓవర్లలో 62 పరుగులు), శార్దూల్ ఠాకూర్ (2024లో ఆర్సీబీపై 4 ఓవర్లలో 61 పరుగులు), సిమర్‌జీత్ సింగ్ (2024లో గుజరాత్ పై 4 ఓవర్లలో 60 పరుగులు) ఉన్నారు. మూడు లేదా అంతకంటే తక్కువ ఓవర్లు వేసి 60 కంటే ఎక్కువ పరుగులు ఇచ్చిన రెండో ఐపీఎల్ బౌలర్‌గా కూడా కాంబోజ్ అపకీర్తిని మూటగట్టుకున్నాడు.

ఈ మ్యాచ్‌లో లక్నో బ్యాటర్లు కాంబోజ్‌ను టార్గెట్ చేస్తూ చెలరేగిపోయారు. ఒకే ఐపీఎల్ మ్యాచ్‌లో రెండు వేర్వేరు ఓవర్లలో నాలుగు సిక్సర్లు బాదబడిన మొదటి బౌలర్‌గా ఆయన నిలిచాడు. కాంబోజ్ వేసిన మొత్తం 16 బంతుల్లో 11 బంతులు ఫోర్లు లేదా సిక్సర్లుగా మారాయి. అంటే ఆయన వేసిన బంతుల్లో 68.75 శాతం బౌండరీల రూపంలోనే వెళ్ళాయి. ఈ ఇన్నింగ్స్‌లో ఆయన మొత్తంగా 8 సిక్సర్లు ఇచ్చాడు. దీనితో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు ఇచ్చిన బౌలర్‌గా 2023లో కోల్‌కతాపై యష్ దయాల్ నెలకొల్పిన రికార్డును కాంబోజ్ సమం చేశాడు. కనీసం రెండు ఓవర్లు వేసిన బౌలర్లలో బౌండరీల శాతం పరంగా కేవలం వాషింగ్టన్ సుందర్ (2024లో ఢిల్లీపై 12 బంతుల్లో 10 బౌండరీలు) మాత్రమే ఇతనికంటే వెనుక ఉన్నాడు. అన్షుల్ కాంబోజ్ కెరీర్‌లోనే అత్యంత కఠినమైన క్షణం లక్నో ఇన్నింగ్స్ 17వ ఓవర్లలో ఎదురైంది. లక్నో స్టార్ హిట్టర్ నికోలస్ పూరన్ క్రీజులోకి వచ్చి కాంబోజ్ బౌలింగ్‌ను చీల్చి చెండాడాడు. ఆ ఓవర్లలో వరుసగా నాలుగు భారీ సిక్సర్లు బాదడం ద్వారా లక్నో రన్ ఛేజ్‌ను చాలా ఈజీగా ముగించాడు. లైన్ అండ్ లెంగ్త్ లేకుండా వేసిన బంతులను పూరన్ మైదానం నలుమూలలా సిక్సర్లుగా మలిచాడు. ఈ ఓవర్ తోనే చెన్నై గెలుపు ఆశలు పూర్తిగా ఆవిరైపోయాయి. యువ బౌలర్ అయిన కాంబోజ్ ఒత్తిడిని తట్టుకోలేక విఫలం కావడం సోషల్ మీడియాలో కూడా చర్చనీయాంశంగా మారింది. రాబోయే మ్యాచ్‌ల్లో ఈ తప్పులను సరిదిద్దుకుని ఆయన ఎలా పుంజుకుంటాడో చూడాలి.

# టీమిండియాలో భారీ మార్పులు..

2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఘన విజయం తర్వాత భారత వన్డే జట్టు ప్రదర్శన గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో పరాజయం, ఆ తర్వాత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాభవం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో అఫ్గానిస్తాన్‌తో జరిగే వన్డే సిరీస్ భారత్‌కు అత్యంత కీలకంగా మారింది. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని, సెలెక్టర్లు ఇప్పటి నుంచే జట్టును పునర్నిర్మించే పనిలో పడ్డారు. దీనిలో భాగంగానే దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన యువ ఆటగాళ్లకు ఈ సిరీస్‌లో పెద్దపీట వేయబోతున్నట్లు సమాచారం. కర్ణాటకకు చెందిన ఎడమచేతి వాటం బ్యాటర్ దేవదత్ పడిక్కల్ గత కొంతకాలంగా సెలెక్టర్ల తలుపు తడుతూనే ఉన్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో అతడు సృష్టించిన పరుగుల సునామీ చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే. కేవలం తొమ్మిది మ్యాచ్‌ల్లోనే 90కి పైగా సగటుతో 725 పరుగులు సాధించి, టోర్నీలోనే రెండో అత్యధిక రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఇందులో నాలుగు భారీ సెంచరీలు ఉండటం విశేషం. ప్రస్తుతం టీమిండియా రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో పూర్తిగా ఫిట్‌గా లేకపోవడంతో, అఫ్గాన్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్‌తో కలిసి పడిక్కల్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. భారత జట్టులోకి మరో వికెట్ కీపర్ బ్యాటర్‌ను తీసుకోవాలని యాజమాన్యం గట్టిగా భావిస్తోంది. ఈ రేసులో అందరికంటే ముందు వరుసలో ఉన్నాడు ఇషాన్ కిషన్. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వేట సాగించిన కిషన్, 2026 టీ20 ప్రపంచకప్ విజయంలోనూ కీలక పాత్ర పోషించాడు. మధ్య ఓవర్లలో స్పిన్నర్లపై విరుచుకుపడుతూ వేగంగా పరుగులు రాబట్టడంలో కిషన్ దిట్ట. కేఎల్ రాహుల్ మొదటి ఛాయిస్ కీపర్‌గా ఉన్నప్పటికీ, కిషన్ రూపంలో ఒక ఎడమచేతి వాటం దూకుడున్న బ్యాటర్ జట్టుకు అదనపు బలాన్ని ఇస్తాడనడంలో సందేహం లేదు. వన్డేల్లో 27 మ్యాచ్‌లాడి 42 సగటుతో ఒక డబుల్ సెంచరీతో సహా 933 పరుగులు చేసిన ఘనమైన రికార్డు ఇషాన్ సొంతం. ఐపీఎల్ 2026 కనుగొన్న అద్భుత వజ్రం ప్రిన్స్ యాదవ్. తన బుల్లెట్ లాంటి వేగంతో ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తించడం ఇతడి శైలి. ఈ సీజన్‌లో విరాట్ కోహ్లీని అవుట్ చేసిన తీరే ఇతడి నైపుణ్యానికి నిదర్శనం. కేవలం ఐపీఎల్‌లోనే కాకుండా విజయ్ హజారే ట్రోఫీలోనూ ప్రిన్స్ సత్తా చాటాడు. టోర్నీలో 18 వికెట్లతో టాప్-5 బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. 2027 ప్రపంచకప్ దక్షిణాఫ్రికాలోని బౌన్సీ పిచ్‌లపై జరగనుంది. అలాంటి పిచ్‌లపై ప్రత్యర్థులను భయపెట్టే ఎక్స్‌ప్రెస్ పేసర్ భారత్‌కు ఎంతో అవసరం. ఆ లోటును భర్తీ చేయగల సత్తా ప్రిన్స్ యాదవ్‌కు ఉంది. అందుకే అతడిని వన్డే జట్టులోకి తీసుకురావాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. అఫ్గానిస్తాన్‌తో జరిగే వన్డే సిరీస్ టీమిండియా భవిష్యత్తుకు దిక్సూచి లాంటిది. పాత




తప్పులను సరిదిద్దుకుంటూ, యువ రక్తాన్ని జట్టులోకి ఆహ్వానించి కొత్త శకానికి నాంది పలకడానికి ఇది సరైన సమయం. దేవదత్ పడిక్కల్ క్లాస్ బ్యాటింగ్, ఇషాన్ కిషన్ మాస్ పవర్, ప్రిన్స్ యాదవ్ బుల్లెట్ వేగం తోడైతే భారత జట్టు వన్డేల్లో మళ్లీ నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. సెలెక్టర్ల సాహసోపేత నిర్ణయాలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయో చూడాలి.

# కెనడా క్రికెట్ బోర్డుకు ఐసీసీ ఊహించని షాక్

కెనడా క్రికెట్ బోర్డుకు ఐసీసీ ఊహించని షాక్ ఇచ్చింది. ఆ దేశ క్రికెట్ బోర్డులో చోటుచేసకున్న పరిపాలనా లోపాలు, అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఐసీసీ కఠిన నిర్ణయం తీసుకుంది. క్రికెట్ కెనడాకు అందాల్సిన నిధులను రాబోయే 6 నెలల పాటు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా కెనడా క్రికెట్ పాలనలో జరుగుతున్న అంతర్గత వివాదాలు, ఐసీసీ నిబంధనల ఉల్లంఘనలపై జరిపిన విచారణల అనంతరం ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి ఈ నిర్ణయం వల్ల కెనడా క్రికెట్ మ్యాచ్ లపై తక్షణ ప్రభావం పడకపోయినప్పటికీ.. ఆర్థికంగా ఆ బోర్డు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. కెనడా క్రికెట్ బోర్డు పూర్తిగా ఐసీసీ ఇచ్చే నిధులపైనే ఆధారపడి నడుస్తోంది. కెనడా క్రికెట్ బోర్డు వార్షికాదాయంలో దాదాపు 63 శాతం వాటా నేరుగా ఐసీసీ ఫండింగ్ ద్వారానే వస్తుంది. 2024 ఆర్థిక సంవత్సర లెక్కల ప్రకారం బోర్డు మొత్తం రాబడి సుమారు 5.7 మిలియన్ కెనడియన్ డాలర్లు (దాదాపు రూ. 40 కోట్లు) కాగా.. అందులో ఐసీసీ నుంచే ఏకంగా 3.6 మిలియన్ కెనడియన్ డాలర్లు వచ్చాయి. ఇప్పుడు ఈ నిధులన్నీ ఆరు నెలల పాటు ఆగిపోనుండటంతో బోర్డు నిర్వహణ కెనడాకు అత్యంత భారంగా మారనుంది. నిధుల నిలిపివేతకు గల ఖచ్చితమైన కారణాలను ఐసీసీ అధికారికంగా ప్రకటించనప్పటికీ.. కెనడాకు చెందిన 'ద ఫిఫ్త్ ఎస్టేట్' అనే ఇన్వెస్టిగేటివ్ ప్రోగ్రామ్ బయటపెట్టిన నిజాలు దీనికి కారణమని తెలుస్తోంది. బోర్డులో ఆర్థిక అవకతవకలు, ఐసీసీ పాలసీల ఉల్లంఘనలపై ఈ ప్రోగ్రామ్ ఒక డాక్యుమెంటరీని విడుదల చేసింది. అంతేకాకుండా గత టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌తో కెనడా ఆడిన మ్యాచ్‌పై ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ (ూాజఖ) ప్రస్తుతం దర్యాప్తు చేస్తోంది. మరోవైపు, కెనడా మాజీ కోచ్ ఖుర్రం చౌహాన్ మాట్లాడిన ఒక ఆడియో లీక్ అవ్వడం కూడా బోర్డును మరింత ఇరకాటంలో పడేసింది. జాతీయ జట్టు సెలక్షన్‌లో కొందరు నిర్దిష్ట ఆటగాళ్లనే ఎంపిక చేయాలంటూ బోర్డు సీనియర్ అధికారులు తనపై ఒత్తిడి తెచ్చారని, మ్యాచ్ ఫిక్సింగ్ ప్రయత్నాలు కూడా జరిగాయని ఆ ఆడియోలో ఆయన ఆరోపించడం సంచలనంగా మారింది. ఈ వివాదాలపై కెనడా క్రికెట్ మీడియా మేనేజర్ జిమ్మీ శర్మ స్పందిస్తూ.. ప్రస్తుత బోర్డుకు ఇవన్నీ గత పాలకులు చేసిన తప్పుల వల్ల వారసత్వంగా వచ్చాయని వెల్లడించారు. బోర్డులో ఉన్న పరిపాలనా లోపాలు, ఆర్థిక నియంత్రణ లోపాలను సరిదిద్దడానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఐసీసీ గానీ, కెనడా క్రికెట్ బోర్డు గానీ ఈ సస్పెన్షన్‌పై ఇంకా పూర్తి స్థాయి అధికారిక ప్రకటనలు విడుదల చేయాల్సి ఉంది.

....




Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999